జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

bahujan bazaar

మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్

To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

సంపుటి 16 సంచిక 144 విశాఖపట్నం | శనివారం 20 జనవరి 2024 | 8 పేజీలు | వెల : 5.00

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించన జగన్

- ప్రపంచంలోనే ఎత్తయిన అంబేద్కర్ విగ్రహానికి రూపకల్పన
- విగ్రహావిష్కరణ చేసిన సీఎం జగన్
- 18.18 ఎకరాల విశాల ప్రాంగణంలో ప్రాజెక్టు నిర్మాణం
- రూ.404.35 కోట్లతో మేడిన్ ఇన్ ఇండియా సామగ్రితో పనులు పూర్తి
- రాష్ట్రానికే తలమానికంగా స్మృతివనం





విజయవాడ: సామాజిక చైతన్యాలవాడగా విజయవాడ కనిపిస్తోందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన సామాజిక సమతా భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. అంబేద్కర్ విగ్రహం స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్.. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ అంటే అమెరికా గుర్తొస్తుందని సీఎం వెల్లడించారు. ఇక స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే ఏపీ గుర్తుకు వస్తుందన్నారు. ఈ విగ్రహం పేదల హక్కులకు, రాజ్యాంగ హక్కులకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. దళిత వర్గాలకు బలహీన వర్గాలకు అంబేద్కర్ గొంతుకగా నిలిచారని.. మరణం లేని మహానేత అంబేద్కర్ అంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. అంటరానితనంపై తీవ్రంగా స్పందించారు. ''అంటరానితనం తన రూపం మార్చుకుందని.. పేదలను దూరంగా ఉంచడం మాత్రమే అంటరానితనం కాదన్నారు. పేదవారు ఇంగ్లీష్ మీడియం చదవొద్దని కోరుకోవడం కూడా అంటరానితనమేనన్నారు. పేదలు తెలుగు మీడియంలోనే చదవాలనడం వివక్ష కాదా? అంటూ ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పేద కులాల వారు ఎప్పటికీ తమ సేవకులుగానే ఉండాలంట అంటూ తీవ్రంగా మండి పడ్డారు. పేదలు ప్రయాణించే ఆర్టీసీని కూడా నిర్వీర్యం చేయాలనుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు ఆత్మగౌరవంతో బతకొద్దని పెత్తందారు కోరుకుంటున్నారని.. పథకాల అమలులో కూడా వివక్ష చూపడం అంటరానితనమేనన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం అని చెప్పడానికి గర్వపడుతున్నానని సీఎం జగన్ వెల్లడించారు. దళితులకు చంద్రబాబు సెంటు భూమి ఇవ్వలేదని సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించింది లేదని.. దళిత, బలహీన వర్గాలపై చంద్రబాబుకు ప్రేమే లేదన్నారు. ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు అంటూ తీవ్రంగా మండిపడ్డారు. దళితులంటే చంద్రబాబుకు నచ్చరని ఆయన చెప్పారు. పెత్తందారి పార్టీలకు పెత్తందారి నేతలకు పేదలు పట్టరని విమర్శించారు.



పేదలకు అండగా ఉండాలని పెత్తందారి పార్టీలకు ఎందుకు ఆలోచన రాదని ప్రశ్నించారు. ''వైసీపీ నుంచి శాసనమండలిలో 29 మంది సభ్యులు బలహీనవర్గాల వారేనని.. 8 మందిని రాజ్యసభకు పంపితే అందులో సగం ఎస్సీ, బీసీలే.. 13 జడ్పీ ఛైర్మన్లలో 9 మంది బలహీన వర్గాల వారే.. ఇలాంటి సామాజిక న్యాయం మన ప్రభుత్వంలో తప్పితే ఎక్కడైనా చూశారా?.. ఎక్కడా లంచాలు లేవు, ఎక్కడా వివక్ష లేదు.'' అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

## ఏపీలో ప్రయోగాత్మక ..

# కులగణన ప్రక్రియ షురూ..




అమరావతి: కులగణన ప్రక్రియకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి కుల, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే చేపట్టాలని నిర్ణయించింది. పది రోజుల్లో సర్వే పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రాజకీయ లాభం కోసమే కులగణన అంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుంటే, ప్రజలకు మరింత మెరుగ్గా సంక్షేమం అందించడం కోసమే అంటుంది వైసీపీ ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వేను ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న కోటీ 60 లక్షల కుటుంబాల సర్వే చేయనుంది ప్రభుత్వం. దీనికోసం వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చారు అధికారులు. ఎక్కడా వ్యక్తిగత డేటా బయటికి వెళ్లకుండా అత్యంత జాగ్రత్తగా సర్వే చేసేలా ఏర్పాట్లు చేశారు. ఇంటింటి సర్వేలో భాగంగా రెండు దశల్లో మొత్తం ప్రక్రియ జరగనుంది. మొదటి దశలో గ్రామ, వార్డు వాలంటీర్లు వారికిచ్చిన సీఎఫ్ఎంఎస్ లాగిన్ ద్వారా యాప్ లో సమాచారం నిక్షిప్తం చేస్తారు. ఒక ఇంటికి సర్వేకు వెళ్లినప్పుడు ఆ కుటుంబం ప్రాథమిక వివరాలైన జిల్లా పేరు, మండలం, వార్డు, ఇంటి నెంబర్ వంటి వివరాలు తీసుకుంటారు. ఆ తరువాత కుటుంబ పెద్ద పేరు, ఆధార్ నెంబర్, కుటింబసభ్యుల వివరాలు, రేషన్ కార్డు నెంబర్, ఇంటి రకం, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, గ్యాస్ సదుపాయం, పశుసంపద సమాచారం తీసుకుంటారు. ఇక ఆ తర్వాత సెక్షన్‌లో కులం, ఉప కులం, మతం, వృత్తి, పంట భూమి, నివాస భూమి వంటి వివరాలు సేకరిస్తారు. (మిగతా 2లో..)

# రాతియుగమా.. స్వర్ణయుగమా..

## తేల్చుకోండి : చంద్రబాబు




వెంకటగిరి : మరో 82 రోజుల్లో రానున్న ఎన్నికల్లో రాతియుగాన్ని తలపించే జగన్ పాలన కావాలో, తెలుగుదేశం-జనసేన ఇచ్చే స్వర్ణయుగం పాలన కావాలో తేల్చుకోవాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. రా కదలి రా పేరుతో నిర్వహించే సభల పరంపరలో భాగంగా ఈరోజు ఆయన తిరుపతి జిల్లా వెంకటగిరి సభలో పాల్గొన్నారు. ఆ సభలో చంద్రబాబు మాట్లాడుతూ%ూ% సమాజంలోని ఏ వర్గాన్ని వదలకుండా దోచుకుంటున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఓటును వజ్రాయుధంగా వినియోగించాలన్నారు. అలవికానీ హామీలు ఇచ్చి ఒక్క అవకాశం ఇవ్వండి అంటే నమ్మి అధికారం అప్పగించినందుకు కనకపు సింహాసనంపై శునకాన్ని కూర్చోపెట్టినట్టు అయ్యిందన్నారు. ఈ సందర్భంగా కనకపు సింహాసనంపై శునకంను కూర్చుండబెట్టి.. అనే సుమతి శతక పద్యాన్ని చదివి వినిపించారు. తాను వెంకటగిరి-శ్రీసిటీ-తిరుపతి మధ్య ప్రాంతాన్ని ఇండస్ట్రీయల్ హబ్ గా చేయాలని చూస్తే జగన్ రకరకాల మాఫియాలతో దోపిడీ చేసాడని ఆరోపించారు. ఇందుకు తగినట్టుగా తిరుపతి లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని సూళ్లూరుపేట, గూడూరు, శ్రీకాళహస్తి, తిరుపతి ఎమ్మెల్యేలు ఇసుక, గనుల దోపిడీ, భూకబ్జాలతో దోచుకుంటున్నారని విమర్శించారు. తప్పు అన్నందుకు వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని పక్కన పెట్టి మరో దోపిడీదారును ఇన్ ఛార్జ్ చేశారన్నారు. సత్యవేడు ఎమ్మెల్యేను రబ్బర్ స్టాంప్ గా మార్చిన మైనింగ్ డాన్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికారంతో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి రాతియుగం పాలన అందిస్తున్న జగన్ కావాలో, అన్ని వర్గాలకు మేలుచేస్తూ అభివృద్ధి సంక్షేమం అందించే తెలుగుదేశం - జనసేన ఉమ్మడి పాలన అందించే స్వర్ణయుగం పాలన కావాలో తేల్చుకోవాలని చంద్రబాబు పిలుపు నిచ్చారు. 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా, 15 ఏళ్ళు ప్రతిపక్ష నేతగా పనిచేసిన తాను ఎన్నో పదవులు చూశానని, ఇప్పుడు రాష్ట్రం భవిష్యత్ కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉంటానని, తనకు పదవుల కన్నా రాష్ట్ర సంక్షేమమే ముఖ్యమని అన్నారు.

## బిల్కిస్ బానో కేసు నిందితుల పిటిషన్లను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : బిల్కిస్ బానో కేసులో నిందితుల పిటిషన్‌లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌లకు విచారణ అర్హత లేదని జస్టిస్ బివి.నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. గడువును పొడిగించేందుకు నిరాకరిస్తూ, ఆదివారంలోగా నిందితులు జైలులో లొంగిపోవాలని ఆదేశించింది. మీ వ్యవహారాలను చక్కదిద్దుకునేందుకు మీకు ఇప్పటికే రెండు వారాల సమయం ఇచ్చామని, ఇకపై గడువును పొడిగించలేమని ధర్మాసనం పేర్కొంది. బిల్కిస్ బానో కేసులో 11 మంది నిందితుల్లో ఒకరైన గోవింద్ బాయ్ నాయ్ సహా మరో ఇద్దరు జైలులో లొంగిపోయేందుకు మరికొంత సమయం కావాలని సుప్రీంకోర్టును కోరిన సంగతి తెలిసిందే. కుటుంబ బాధ్యతల రిత్యా తమకు మరికొంత సమయం ఇవ్వాలని పిటిషన్లలో పేర్కొన్నారు. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారాని పాల్పడటంతో పాటు ఆమె మూడేళ్ల కుమార్తె సహా ఏడుగురు కుటుంబసభ్యులను హత్య చేసిన సంగతి తెలిసిందే. ఆ 11 మంది నిందితులను గుజరాత్ ప్రభుత్వం రెమిషన్‌పై విడుదల చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఆ ఉత్తర్వులను రద్దు చేస్తూ జనవరి 22లోగా నిందితులు జైలులో లంగిపోవాలని ఈ నెల 8న ఆదేశించింది

## పల్లంరాజు ఛైర్మన్ గా 11మందితో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ



అమరావతి: ఏపీ రాష్టానికి సంబంధించి ప్రజారంజక మేనిఫెస్టోను రూపకల్పనకు ఏఐసీసీ కమిటీని ప్రకటించింది. మొత్తం 11 మంది సభ్యులకు కమిటీలో చోటు కల్పించారు. ఛైర్మన్‌గా కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, సభ్యులుగా మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, పార్టీ సీనియర్ నేత తులసి రెడ్డి, కమలమ్మ, జంగా గౌతమ్, ఉషా నాయుడు, నజీరుద్దీన్, కొరివి వినయ్ కుమార్, డాక్టర్ గంగాధర్, కారుమంచి రమాదేవిలను నియమించారు. ఇప్పటికే ఏపీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిలను ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీలో నయా జోష్ వచ్చింది. ఇన్నాళ్లు అజ్ఞాతంలోకి వెళ్లిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుస ప్రెస్ మీట్లు పెడుతూ ఎన్నికల రణరంగంలోకి కాంగ్రెస్ పార్టీ కూడా దిగిదంటూ స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు.

SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# చెవిలో పూలతో వినూత్న నిరసన




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:శుక్రవారం ఉదయం బద్వేలులోని ఆర్డీఓ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో చెవిలో పూలు పెట్టుకుని వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సర్కార్ అన్ని వర్గాల తో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులను కూడా వంచిందని ఆరోపించారు. మాట తప్పను, మడమ తిప్పను, విశ్వసనీయత కోల్పోతే అధికారంలో కొనసాగను అనే జగన్ మాటలు నమ్మి, అధికారం కట్టబెడితే ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఉద్యోగులను అడుగడుగునా దగా చేశారని దుయ్యబట్టారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి అంతకంటే దుర్మార్గమైన జిపిఎస్ విధానాన్ని అమలు చేశాడని ఆరోపించారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తన అవసరాల కోసం వాడుకున్నదని విమర్శించారు. ఉద్యోగులు తాము కూడబెట్టుకున్న సొమ్ముల నుండి రుణాలను పొందేందుకు సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సి రావడం సిగ్గుచేటన్నారు. గత పిఆర్సీ, డిఏ, సరెండర్ లీవ్ బకాయిలతో పాటు మెడికల్ రీయంబర్స్మెంట్ లను చెల్లించిన పాపాన పోలేదన్నారు. బకాయిలపై యుటిఎఫ్ పోరాటం చేస్తుంటే ప్రావిడెంట్ ఫండ్ కు చెందిన కొన్ని బకాయిలను చెల్లించి బకాయిలన్నింటినీ చెల్లించామని ప్రచారం చేసుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 18 వేల కోట్ల పైబడి బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగుల పక్షపాతిగా ప్రకటించుకున్న ఈ ప్రభుత్వం నూతన పిఆర్సీ ని అమలు చేయకపోవడానికి గల ఆంతర్యమేమిటో తెలపాలన్నారు. తక్షణం పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30% మధ్యంతర భృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ సంక్షేమ పాలనలో ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, సహాధ్యక్షులు ఎం.నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, పి.చక్రపాణి, పాలా శ్రీనివాసులరెడ్డి, పి.మస్తాన్ రెడ్డి, టి.శివ ప్రసాద్, కె.ఈశ్వరయ్య, ఓబన్న, డి.ప్రభాకర్ రాజు, లాజరయ్య, పి.సుబ్రహ్మణ్యం, పి.విశ్వనాథ రెడ్డి, యు.నరేంద్ర, ఎం.బాబు, టి.సుబ్రమణ్యం,వెంకటరమణ పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన ప్రజలు



పెనుగంచిప్రోలుజనవరి 19 ప్రజాపాలనప్రతినిధి:ప్ర పంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హాన్ని విజయవాడ నడి బొడ్డున అంబేద్కర్ స్మృతి వనంలో 125 అడుగుల అంబేద్కర్ కాం స్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి. సీనియర్ వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేల్పుల రవికుమార్ ఆధ్వర్యంలో భారీగా విజయవాడకు బయలుదేరిన వైయస్సార్ సిపి శ్రేణులు. ఈ సందర్భంగా వేల్పుల మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయవాడలో 19ఎకరాల విస్తీర్ణంలో పిడబ్ల్యు గ్రౌండ్ లో 404 కోట్ల ఖర్చుతో అంబేద్కర్ విగ్రహం ని ర్మించడం జరిగింది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రివ ర్యులు గౌరవ జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పునికి పుచ్చుకొని అంబేద్కర్ బాట లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయంగా సముచిత స్థానాన్ని కల్పించినటువంటి వ్యక్తి మన ముఖ్యమంత్రి వర్యులు అని చెప్పారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కనకపుడి భాస్కర రావు మండల జెఏసి కన్వీనర్ కన్నమాల శామ్యూల్ కెవిఆర్ జడ్పిహెచ్ఎస్ చైర్మన్ బత్తుల వెంకటనర్సు గుజ్జర్లపూడి ఉదయ బాబు రాజశేఖర్ తుమ్మల నా గేశ్వరావు షేక్ మదర్ పెనుగొండ గోపాలరావు తురక వెంకటేశ్వర్లు ఓర్సు గోపయ్య ఓర్సు తిరుపతిరావు మల్లెబోయిన సైదులు గుంజి లక్ష్మణరావు ముండ్లపా టి శ్రీకాంత్ వేల్పుల అజయ్ రాము పవన్ గుర్రాల పండు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వలిని ఆహ్వానించిన బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు



నరసాపురం, జనవరి 19 (ప్రజాపాలన ప్రతినిధి) :ఈనెల 21వ తేదీ ఆదివారం పట్టణంలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న శ్రీరామ జప యజ్ఞం కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుకు ఆయన నివాసంలో శుక్రవారం పలువురు నియోజకవర్గ బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గునిశెట్టి శ్రీనివాస్, దోస్తుల విశ్వ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చరిత్రలో డాక్టర్ అంబేద్కర్ కు నిజమైన నివాళినిచ్చిన సిఎం జగన్



గుడ్లవల్లేరు ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో భారత రాజ్యాంగ నిర్మాత, దళిత జాతి వైతాళికుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు, పేద, బడుగు, బలహీన వర్గాలకు నిజమైన గుర్తింపు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే దక్కిందని గుడ్లవల్లేరు మండల వైఎస్సార్సీపీ మరియు మండల దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. విజయవాడ నడిబొడ్డులో 404 కోట్ల రూపాయలతో ప్రపంచానికే తలమానికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన సామాజిక న్యాయ శిల్పం " అంబేద్కర్ స్మృతివనం" ను శుక్రవారం సిఎం జగన్ ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొనడానికి గుడ్లవల్లేరు మండలం నలుమూలల నుండి రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివెళ్ళారు. తొలుత వైఎస్సార్సీపీ, దళిత నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సుల్లో భారీ సంఖ్యలో వెళ్ళినవారే కాకుండా, దళిత నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున బైక్ లపై మరియు కార్లలో మా దైవం అంబేద్కర్ కు జోహార్లు దళితుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలిస్తూ విజయవాడకు తరలారు. గుడివాడ ఎంఎల్ఏ కొడాలి నాని నేతృత్వంలో పాలేటి చంటి, కసుకుర్తి బాబ్జీ, శాయన దుర్గ లు మండల వైఎస్సార్సీపీ నాయకులు శాయన రవికుమార్, ఎంపిపి కొడాలి సురేష్, కోటప్రోలు నాగు, గుదే రవి, రామిరెడ్డి, దుగ్గిరాల శేషు, బలుసు జితేంద్ర, పెన్నేరు ప్రభాకర్, కొడాలి సుధాకర్, మేకల అనిల్, గుడ్లవల్లేరు కార్యదర్శి నరసింహారావు, గ్రామాల సర్పంచి లు, ప్రజలకు ఎటువంటి యిబ్బంది కలుగకుండా అధికారులతో కలసి ప్రయాణ, వసతి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వడ్లమన్నాడు, కౌతరం, డోకిపర్రు, విన్నకోట, కూరాడ, పెంజంద్ర, గుడ్లవల్లేరు గ్రామాల దళిత, అంబేద్కర్ యువజన సంఘాల నేతలు, అభిమానులు ప్రత్యేకమైన రీతిలో వెళుతూ, ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిరూపించి చూపించిన సిఎం జగన్మోహన్ రెడ్డికి, ఆయనకు మద్ధతుగా నిలిచిన ఎంఎల్ఏ కొడాలి నానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 39వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె



నరసాపురం, జనవరి 19 (ప్రజాపాలన ప్రతినిధి) :తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె 39 వ రోజు చేరుకుంది. దీనిలో భాగంగా అంగన్వాడీలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు కానీ అంబేద్కర్ చెప్పిన విషయాలను మర్చిపోయారంటూ అంబేద్కర్ చెప్పిందేమిటి? మీరు చేసింది ఏమిటని అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ప్రజలకు ఇచ్చిన హక్కులను స్వేచ్ఛను భంగం కలిగిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన కోరికల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ఎస్మా ను ప్రయోగించడం వారి ప్రజాస్వామ్య హక్కులను కాల రాయటమేన్నారు. ఒకపక్క ఉద్యోగులకు, కార్మికులకు ప్రజలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూన్న ముఖ్యమంత్రి మరొక పక్క అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తూ గొప్పలు చెప్పుకుంటున ముఖ్యమంత్రి మీరు ప్రతిపక్ష నాయకుడిగా అంగన్వాడీలకు ఇచ్చిన మాటను తప్పి మడమ తిప్పిన కారణంగానే వారు రాజ్యాంగ ప్రకారం వారికి ఇచ్చిన హక్కుల్లో భాగంగా 39 రోజుల నుంచి సమ్మె చేస్తుంటేవారి యొక్క న్యాయమైన కోర్కెలను పరిష్కరించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల గౌరవం ఉంటే ఆయనకు ఆశయాలను మీరు మనస్ఫూర్తిగా పాటిస్తుంటే అంగనవాడి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, అంగన్వాడీ నాయకులు జి విజయలక్ష్మి, జె సత్యవతి, జి వెంకటలక్ష్మి, జి శ్రీలక్ష్మి, ఝాన్సీలక్ష్మి, సునీత, కృష్ణవేణి, రమణ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## పర్చూరులో టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



పర్చూరు, జనవరి 19, ప్రజాపాలన : దళితులపై జగన్మోహన్ రెడ్డి దమనకాండ ఆపాలని, కోడి కత్తి శీనుకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం పర్చూరు బొమ్మల సెంటర్లోని, అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో, నిరసన ప్రదర్శన నిర్వహించారు. దళితులపై దాడులు ఆపాలని, దళితులకు రక్షణ కల్పించాలని, గత ప్రభుత్వ హయాంలోని, దళితుల పథకాలన్నింటిని పునరుద్ధ రించాలని, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తమ్ములూరి అశోక్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి ఇజ్రాయిల్ లు మాట్లాడుతూ, నాలుగున్నరేళ్లలో, దళితులపై 6 వేల కు పైగా దాడులు జరిగాయని, 188 మంది దళితుల్ని హత్య చేశారన్నారు. దళిత దీనజనోద్ధారకుడిలా నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ,ఊదరగొట్టే జగన్ పాలనలో, వారానికి 4గురు దళితులు హత్యలకు, 6గురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దళితులు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు రాజ్యాంగ బద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి, ఏ మొహం పెట్టుకుని విగ్రహా ఆవిష్కరణ చేస్తావు జగన్ అని ప్రశ్నించారు. 4 లక్షల మంది దళిత సోదరులకు, టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని, దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు, తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి, జగన్ విదేశీ విద్యగా మార్చి, అంబేద్కర్ ని అవమాపరిచారని మండిపడ్డారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా, ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ, మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే, జగన్ మొదటి రెండేళ్లు తొలగించి, మూడవఏట నుంచి అమలయ్యేలా మార్చి,వారి సాధికారత పై దెబ్బకొట్టారన్నారు.వ్యవసాయ భూమి ఉండటం భవిష్యత్తు కు ఒక భరోసా అని, సొంత భూమి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, దళితులు ఆత్మగౌరవంతో సగర్వంగా బ్రతికేందుకు, తెలుగుదేశం ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) తీసుకొస్తే, జగన్ దాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న, 50వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. దళిత బిడ్డలు సైతం కార్పొరేట్ విద్య అభ్యసించేందుకు, చంద్రబాబు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే, జగన్ దాన్ని కూడా రద్దు చేశారన్నారు. 7748మంది దళితయువకులు ప్రయోజనం పొందిన, ఇన్నోవా కార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ చెల్లెమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తా నని మ్యానిఫెస్టోలో చెప్పి, ఒక్కరికీ ఇవ్వలేదన్నారు.15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో, దళిత రాజధాని ని నీరుగార్చారన్నా రు. కోడి కత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్ ను, ఆయేషామీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబు ను, ఏళ్ల తరబడి జైలుపాలు చేశారని, ఇదే నా దళితులు అంటే జగన్ కి ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు.జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యంమృతుల్లో, 12మంది దళితులే అన్నారు. ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం చేశారని, సలహాదారులుగా దళితులకు తగిన అర్హతలు లేదంటూ, అసెంబ్లీ సాక్షిగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై రోజుకో దాడి నిత్యకృత్యమైందని, అసాంఘిక శక్తులు, అధికారపార్టీ రౌడీ మూకలు, దళితులపై దమన కాండ సాగిస్తున్నా, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2020 డిసెంబర్ లో సి.ఎం సొంత నియోజకవర్గం పులివెందులలో, నాగమ్మ అనే దళిత మహిళపై అత్యాచారం చేసి, హత్య చేస్తే నిందితులను నేటి వరకు అరెస్టు చేయలేదన్నారు. దళిత మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే కేసుల్లో, ఏపీ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) స్పష్టం చేసిందన్నారు.నిరసన ప్రదర్శన కార్యక్రమంలో కట్టెంపూడి డేవిడ్, పల్లపాటి స్టేటస్, కుందా వంశీ, సాంబయ్య, శ్రీహరి, చిట్టినేని రామకృష్ణ, కొనగంటి శివ, కొల్లా చంద్రం, షేక్ గౌస్, షేక్ మాబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## విన్నకోట, కట్టవానిచెరువు గ్రామాల్లో వికసిత సంకల్ప యాత్ర



గుడ్లవల్లేరు ప్రజాపాలన : విన్నకోట, కట్టవాని చెరువు గ్రామాలలో విక్సిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమములో కేంద్ర ప్రభుత్వ పథకాలు, అమలు తీరుతెన్నులు, ప్రజల స్పందనపై సమీక్ష నిర్వహించిన ప్రజాప్రతినిధులు, అధికారులు కేంద్ర ప్రభుత్వ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వివిధ శాఖలు పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ లు ముత్యాల సాంబయ్య, బోట్ల వీరమ్మ పంచాయతీ కార్యదర్శి, వెలుగు సిబ్బంది ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు ఎక్కువగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి

నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం, రావిచర్ల గ్రామంలో మాజీ ఏఎంసి చైర్మన్, ప్రస్తుత రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నటరత్న స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా టిడిపి



నాయకులు పర్వతనేని గంగాధర్, నూజివీడు పట్టణ టీడీపీ పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్ లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ 1982 సంవత్సరంలో తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, పార్టీ పెట్టిన అనతి కాలంలోనే తెలుగు ప్రజలు టిడిపి ప్రభుత్వాన్ని ఆదరించి అన్న నందమూరి తారక రామారావు ను ముఖ్యమంత్రిని చేశారన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగన్ సైకో పాలన పోవాలని, నారా చంద్రబాబు నాయుడు ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సంతర్పణలో కాపా శ్రీనివాసరావు, పర్వతనేని గంగాధర్, నూజివీడు పట్టణ టీడీపీ పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్, తదితరులు స్వయంగా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అక్కినేని చందు, చెరుకూరి దుర్గ ప్రసాద్, పసుపులేటి జగన్, మండ శ్రీను, జగ్గవరపు వెంకట రెడ్డి, మందపాటి బసవరెడ్డి, చిట్నేని శివరామకృష్ణ, కందుల కృష్ణ, తొమ్మండ్రు శ్రీనివాసరావు, జలసూత్రం కొండలరావు, మరిదు శివ నాగమణి, పిన్నిబోయిన చింతరావు, 4 మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీలో ప్రయోగాత్మక .. కులగణన ప్రక్రియ షురూ..

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 723 కులాలకు సంబంధించి ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలుగా విభజిస్తారు. బుడగ జంగాలు, పిరమలై కల్లర్(తేవర్), యలవ కులాలను ఇతర కులాల జాబితాలో నమోదు చేస్తారు. జనవరి 19 నుంచి ఈ నెల 28 వరకూ పది రోజులపాటు వాలంటీర్లతో ఇంటింటి సర్వే జరగనుంది. ఇలా వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లిన సమయంలో ఎవరైనా అందుబాటులో లేనట్లయితే జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకూ దగ్గరలోని సచివాలయంలో నమోదు చేసుకునే అవకాశం కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇలా మొదట వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసే సమయంలో ఆ సమాచారం సంబంధిత సచివాలయ సిబ్బందికి చేరుతుంది. ఈ సమాచారాన్ని సచివాలయ సిబ్బంది మరోసారి ఇంటింటికీ వెళ్లి సమాచారం సరైందా కదా అనేది క్రాస్ చెక్ చేసుకుని ఆమోదిస్తారు. మొత్తం ప్రక్రియ ఫిబ్రవరి 15 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దేశంలోనే బీహార్ తరువాత కులగణన చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ సర్వే ద్వారా ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులు తెలుసుకోవడం ద్వారా మరింత మెరుగ్గా సంక్షేమ పథకాలు అందిస్తామని వైసీపీ ప్రభుత్వం చెబుతుంది. అయితే కొన్ని కులాల ఓట్లు తొలగింపు కోసమే కుల గణన అంటున్నాయి ప్రతిపక్షాలు.

## బి.సి గర్జన జయప్రదంచేయండి



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: జనవరి 19,2024 శుక్రవారం స్థానిక బద్వేలు పట్టణం లోగల పౌరవేదిక కార్యాలయం లో బి.సి గర్జన వాల్పోస్టర్ల ఆవిష్కరణ చేయడమైనది. ఈనెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు కడప పట్టణం లోగల టు టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర వున్న కళాక్షేత్రం నందు బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డిబాబు ఆధ్వర్యాన బి.సి ల న్యాయమైన కోర్కెలు,డిమాండ్ల సాధన కొరకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పాటుచేసిన బి.సి గర్జన సభకు బద్వేలు నియోజకవర్గం లోని అన్ని బి.సి కులాల, బి.సి సంఘాల ,యస్.సి,యస్.టి, ముస్లిం మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదంచేయవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పూలే జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి,బద్వేలు పౌరవేదిక కన్వీనర్ నానబాల వెంకటేశ్వర్లు, బి.సి సంక్షేమ సంఘ జిల్లా నాయకులు ఒంటే పీరయ్య,ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్షులు యన్.ఏ సత్తార్,దళిత సంఘం నాయకులు వై.శింగరయ్య,ముదిరాజ్ సంక్షేమ సంఘ బద్వేలు నియోజకవర్గం కన్వీనర్ అంకనబోయిన పిచ్చయ్య, సభ్యులు యల్లయ్య,సురేష్,ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్ 2



గోకవరం ప్రజా పాలన జనవరి 19: మండల కేంద్రమైన గోకవరం గ్రామ పంచాయతీ లో జగనన్న ఆరోగ్య సుగురక్ష పేజ్ 2 కార్యక్రమం శుక్రవారం గ్రామ సర్పంచి కొమరం శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్ 2 కార్యక్రమాన్ని వినియోగించుకుని సత్ఫలితాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి చిన్నబాబు, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, వైసీపీ సీనియర్ నాయకులు సుంకర రమణ, పిల్లల వైద్యనిపుణులు ఆర్థోపెటిక్, కంటి వైద్యులు, జనరల్ సర్జన్ పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏటీపీపీ తరపున అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ నుంచి సూరిశెట్టి వివి రామచంద్ర, రాయచోటి నుండి షేక్ అస్లాం పోటీ





విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: ఆల్ తెలుగు ప్రజాపార్టీకి సంబంధించి ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కటికల శివభాగ్యారావు గారి ఆదేశాల ప్రకారం ఏటీపీపి సిడబ్ల్యూసి మెంబర్ నేరెళ్ల కోటేశ్వరరావు ఏపీ లోని అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. అందులో భాగంగా రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న ఈ అభ్యర్థులు ఆల్ తెలుగు ప్రజాపార్టీ 10 ఆశయాలు, 9 ప్రగతి వరాలు, 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయడంఖా మోగిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు . అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి సూరి శెట్టి వివి రామచంద్ర,రాయచోటి నుండి షేక్ అస్లాం ఆల్ తెలుగు ప్రజాపార్టీ తరపున పోటీ చేయనున్నారని తెలిపారు .

# సభకు 5వేల మంది వస్తే గుడివాడ వదలి పోతానన్నావు కొడాలి: టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము

### ఇప్పుడు నీవు వెళ్ళిపోతవా లేక మమ్మలనే పంపించ మంటావో తెల్చుకో

### వేలాదిగా తరలి వచ్చిన ప్రతి టిడిపి, జనసేన నాయకులకు కృతజ్ఞతలు



గుడివాడ : గుడివాడలో జరిగే రా కదలిరా సభకు మా నాయకుడు చంద్రబాబు వస్తుంటే మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని నిన్న మాట్లాడిన మాటాలు 5వేల మంది సభకు వస్తే నేను గుడివాడ వదలి వెళ్ళి పోతాను అని పిచ్చి కుతాలు కసిన నాని నేడు గుడివాడ వదలి వెళ్ళి పోతావ లేక మమళ్ళనే పంపించ మాటావా అన్ని టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్లు అన్నారు. శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో లాక్షాలాధిగా చంద్రబాబు సభకు తరలివచ్చిన ప్రజలకు రెంటిప్పు ఉత్సహంతో అభినందలు తెలిపేందుకు, ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడతూ మటాల మాజీ మంత్రికుడు అన్ని సోలు కవుర్లు చెప్పే కొడాలి నాని మా సభపై మాట్లాడిన మాటాకు కట్టుబడలన్నారు. నిన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేయడం కోసం మేము పోలీసుల దగ్గర నుండి పర్మిషన్ తీసుకుంటే వారు ఇచ్చిన సమయానికి మేము వెళుతుంటే నాని పోలీసులతో అడ్డుకోవడం బాదకరమన్నారు. పోలీసులు మా పైన కేసులు పెట్టాడం విడ్డురంగా ఉందన్నారు. నిన్న జరిగిన సభకు లక్షాలాదిగా తరలివచ్చిన టిడిపి, జనసేన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదలు తెలిపారు. గుడివాడ నియోజవర్గ ప్రజలకు మేము ఇచ్చే హామి ఏమిటంటే కొడాలి అనుచరుల ద్వార అస్తులు, వాపారాలు, నష్టపోయిన వారికి వాటిని తిరిగి ఇప్పిస్తామన్నారు. మెయిన్‌రోడ్డులో అర్యవైశ్యా కాల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన కంపోస్టను వేంవేం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగిస్తామన్నరు. నాని వల్ల ఎన్నో ఇబ్బందులు, ప్రాణాలు కొల్పోయిన వారిని అదుకుంటామన్నారు. రాష్ట్రంలో వైసిపి ఏవిధంగా కాళీ అయిపోతుందో, అదే విధంగా గుడివాడలోని మీ వైసిపి నేతలు నిన్ను వదలి మా పక్కకు వచ్చేందుకు, ఇప్పుటికి మాతో మంతానాలు చేసినట్లు తెలిపారు. ప్రజలు నిన్ను ఓడిస్తారని తెలిసి నీవు ఎన్ని షోలు చేసిన నిన్ను గుడివాడ నుండి సగనంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం నియోకవర్గ అధ్యక్షులు కకారాల సురేష్, పట్టణా, రూరల్, నందివాడ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్నాసిరావు, నాయకులు లింగం ప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి గోడపై జై శ్రీరామ్ అనే నామకరణ





కారంపూడి...జనవరి19...ప్రజాపాలన... ప్రతినిధి...పట్టణంలోని శుక్రవారం గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నుండి ప్రతి ఇంటి గోడ పై జై శ్రీరామ్ అనే నామకరణ కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఒక్క హిందూ భక్తుడు కుల మతాలకతీతంగా జైశ్రీరామ్ అనే ఇంటి గోడ పై నామకరణం వేయించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్యయువజన సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన టిడిపి ఆత్మీయ సమావేశం



కారంపూడి... జనవరి19...ప్రజాపాలన... ప్రతినిధి:మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలోని జనసేన టిడిపి ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాచర్ల జనసేన పార్టీ సమన్వయకర్త బుస రామాంజనేయులు ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్లు టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లిన దళిత నాయకులు




గోకవరం ప్రజా పాలన జనవరి 19 : విజయవాడలో జరగనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వందలాది మంది దళిత నాయకులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. వివిధ బస్సుల్లో వెళ్ళిన దళిత నాయకులు వరసాల ప్రసాద్, గుల్ల ఏడుకొండలు నాయకత్వం వహించారు. గోకవరం నుండి బయలుదేరడానికి బస్సులకు ఎంపీపీ సుంకర్ శ్రీవల్లి వీరబాబు వైకాపా దాసరి చిన్నబాబు కర్రి సూరారెడ్డి పచ్చ జెండాను ఊపి దళితుల యాత్రను ప్రారంభించారు.

## నేడే సెయింట్ ఆన్స్‌లో ఉన్నత విద్యలో సంస్కరణలు

**భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు యువత సాధికారత”పై చర్చ**

**విశిష్ట అతిథిగా హాజరుకానున్న ఏపీఎస్ సిహెచ్ఈ వైస్ చైర్మన్, ప్రొఫెసర్ కె.రామ్మోహన్రావు**



చీరాల, జనవరి 19, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఏపీఎస్ సిహెచ్ఈ హోస్ట్ ఇన్స్టిట్యూట్ అని గర్వంగా తెలియజేస్తూ, ఈ నెల 20వ తేదిన కళాశాలలో “ఉన్నత విద్యలో సంస్కరణలు-భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా, యువతకు సాధికారత కల్పించడం” అనే అంశంపై, ఆలోచింపజేసే చర్చను నిర్వహిస్తున్నామని, కళాశాల సెక్రటరీ వనమా రామ కృష్ణారావు, కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు లు సంయుక్తంగా తెలియజేశారు. ఏపీఎస్ సిహెచ్ఇ వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె. రామమోహనరావు విశిష్ట ప్రత్యేక అతిథిగా హాజరై, మారుతున్న జాబ్ మార్కెట్ డైనమిక్స్, విజయానికి అవసరమైన నైపుణ్యాలపై ప్రసంగిస్తారన్నారు. ఈ మార్పులకనుగుణంగా, అవసరమైన నైపుణ్యాలతో, విద్యార్థులను సన్నద్ధం చేయడంలో, ఉన్నత విద్యాసంస్థల పాత్రను, యువ విద్యావేత్తలైన విద్యార్థులలో క్రిటికల్ థింకింగ్, ఇన్నోవేషన్, సమస్య-పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే వ్యూహాలను వారు వివరిస్తా రన్నారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, హోస్ట్ ఇన్స్టిట్యూట్ గా, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడానికి, ఉన్నత విద్యారంగంలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉందని, ఈ చర్చ 21వ శతాబ్దంలో అభివృద్ధి చెందడానికి, అవసరమైన విజ్ఞానం, నైపుణ్యాలు, విలువలను, విద్యార్థులకు అందించాలనే కళాశాల లక్ష్యంతో పొత్తు పెట్టుకుందన్నారు. భారతీయ ఉన్నతవిద్య భవిష్యత్తును రూపొం దించడంలో, ఈ కీలకమైన చర్చలో భాగం కావాలని, విద్యార్థులు, అధ్యాపకులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమ వాటాదారులు తదితర ఆసక్తి గల వ్యక్తులందరినీ ఈ ముఖ్యమైన ఈవెంట్‌కు హాజరుకావాలని, ప్రోత్సహిస్తున్నామన్నారు.

## శాంతి తత్వంతో యువత సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

**రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్**




చీరాల, జనవరి 19, ప్రజాపాలన : శాంతి తత్వాన్ని అలవరచుకొని, యువత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్ పిలుపునిచ్చారు. చీరాల సెయింట్ మార్క్స లూథరన్ కాలేజీలో, స్వామి వివేకానంద జయంతిని పురస్కరిం చుకుని, ఎన్‌వై కెఎస్ గుంటూరు జిల్లా యూత్ ఆఫీసర్ దేవీరెడ్డి కిరణ్మయి ఆదేశాల మేరకు, అత్యంత ఘనంగా జాతీయ యువజన వారోత్స వ, జాతీయ యువజన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్, లూథరన్ కాలేజ్ ప్రిన్సిపాల్ పుష్పరాజు తదితరులు మాట్లాడుతూ, యూత్ ఫర్ పీస్ డే గురించి వివరిస్తూ, సమాజానికి శాంతియుత యువత ఎంతో అవసరమన్నారు. ఎన్ వై కె ఎస్ వాలంటీర్ నీలం మీనాక్షి కో-ఆర్డినేటర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్, లూథరన్ కాలేజ్ ప్రిన్సిపాల్ పుష్పరాజ్, అధ్యాపకులు జయశీలరావు, ఎజ్రా, కళాశాల యాజమాన్యప్రతినిధులు, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహఏర్పాటుతో సీఎం జగన్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

**వైసీపీ యువనేత బక్కా శివప్రసాదరెడ్డి**



చీరాల, జనవరి 19, ప్రజాపాలన : అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు తో, సీఎం జగన్ పేరు చరిత్రలో చిర స్థాయిగా నిలిచి పోతుందని, అంబే ద్కర్ విగ్రహ ఏర్పాటుతో, అంబేద్కర్ పట్ల, దళితుల పట్ల తనకున్న ప్రేమాభిమానాలను, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చాటుకున్నారని,వైసీపీ యువనేత బక్కా శివప్రసాదరెడ్డి అన్నారు. విజయవాడలో జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యేందుకు, చీరాల మండలం కొత్తపాలెం గ్రామ పంచాయితీ పరిధి నుండి, శివప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో, పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు. విజయవాడ తరలి వెళ్లిన వారిలో, వైసిపి యువనేత బక్కా శివప్రసాద్ రెడ్డితో పాటు, వివిధ హోదాలలోఉన్న కొత్తపాలెం పంచాయతీ నాయకులు గోల్లమూరి మహేశ్వ ర రెడ్డి, బక్కా బాబు రెడ్డి, పళ్లపట్ల కొండలురెడ్డి, బక్కా వెంకట కృష్ణా రెడ్డి, బక్కా శ్రీనివాస రెడ్డి, జడ మోహన్ చంద్ర, బక్కా పరశురామిరెడ్డి, ఆసాది రాజారెడ్డి, పిట్టు వెంకటేశ్వర రెడ్డి తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి వేటపాలెం రోటరీ క్లబ్ చేయూత



వేటపాలెం, జనవరి 19, ప్రజాపాలన : చదువు మీద ఆసక్తి ఉన్నా, పేదరికం కారణంగా, ఫీజు కట్టలేని విద్యార్థినికి, వేటపాలెం రోటరీ క్లబ్ ఆర్థిక సహాయం అందించి చేయూత నిచ్చింది. మండల కేంద్రమైన వేటపాలెంలోని చేనేతపురి కాలనీ చెందిన అందె దీపిక ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఫీజు కట్టలేని పరిస్థితుల్లో, వేటపాలెం రోటరీ క్లబ్ వారిని సంప్రదించగా, వారు వెంటనే స్పందించి, 7వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు, కార్యదర్శి ఏవి సురేష్, ఉపాధ్యాయులు పింజ ల శ్రీనివాసరావు, సంఘ సేవకురాలు కొసనం నాగమాంబ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి, వడగ రాజా, నన్నపనేని సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శనివారం 20, జనవరి 2024**

## మార్క్స్ ఆదర్శానికి రక్తమాంసాలిచ్చిన లెనిన్!

'ఇదే అదను లెనిన్ కథను/ రచించెదను నేను..' లెనిన్ స్మృతిలో ప్రసిద్ధ రష్యన్ యువకవి మయికోవిస్కీ రాసిన దీర్ఘ కవితకు శ్రీశ్రీ చేసిన అనువాదం ఇలా మొదలౌతుంది. లెనిన్ జనవరి 21, 1924న తుది శ్వాస విడిచాడు. ఆ రోజుకి వంద సంవత్సరాలు అవుతున్నది. ఆ వార్త తెలియగానే ఆనాడు ప్రపంచంలోని దేశ దేశాల కార్మిక వర్గం కర్మాగార రథ చక్రాలను నిలిపివేసి శ్రద్ధాంజలి ఘటించింది. మానవాళి చరిత్రలో అలాంటి గౌరవం పొందిన వ్యక్తి మరొకరు లేరు. తను ముందుండి విప్లవాన్ని విజయవంతం చేసిన గడ్డ మీదనే ఆయన విగ్రహాలను భారీ క్రేన్లతో తొలగిస్తున్న దృశ్యాలను అంతర్జాతీయ కార్మిక సమాజం నిశ్శబ్దంగా చూసింది. విగ్రహాలను తొలగించినంత మాత్రాన చరిత్రలో లెనిన్ నిర్వహించిన పాత్ర, వేసిన ముద్ర చెరిగిపోతుందా? మార్క్స్ రచనలలో ఆనాటికి ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థపై చేసిన విమర్శ ఉన్నంతగా, దాని స్థానే నిర్మించవలసిన కొత్త వ్యవస్థ 'బ్లూ ప్రింట్' లేదు. దానిని లెనిన్ రూపొందించుకోవాల్సి వచ్చింది. చూసి నేర్చుకోవడానికి, సరిపోల్చి సరిదిద్దుకోవడానికి ఆయన ముందు ఎలాంటి నమూనాలు లేవు. మార్క్స్ బుర్రలో ఉన్న సమసమాజ భావనను మొదట చూసింది, నమ్మింది ఆయన భార్య, పిల్లలు, మిత్రుడు ఏంగిల్స్ అంటారు మేరి గేబ్రియల్ తన 'లవ్ అండ్ కేపిటల్' పుస్తకంలో. లెనిన్ ఆ ఆదర్శానికి రక్త మాంసాలు ఇచ్చే ప్రయత్నం చేసాడు. ఇందుకు మార్క్సిజం మూల భావనల్ని అతిక్రమించకుండానే పలు చేర్పులు చేస్తూ ఉద్దీపన చేసారు. అవి ఎంత ప్రభావశీలతను కలిగివున్నాయంటే మార్క్సిజానికి లెనినిజం అని చేర్చవలసి వచ్చింది. శ్రామిక వర్గ తిరుగుబాటుకు కావలసిన సిద్ధాంత భూమికను మార్క్స్ ఏంగిల్స్ ఏర్పరిచారు. వారు జీవించి ఉండగా జరిగిన ప్యారిస్ కమ్యూన్ తిరుగుబాటును, దాని అణచివేతను స్వయంగా చూసి గుణపాఠాలను తీసి శ్రామిక ప్రజల ముందు ఉంచారు. అయితే మార్క్స్ ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని రష్యన్ పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించిన లెనిన్ నాయకత్వం వల్లనే అక్కడ శ్రామిక వర్గ విప్లవం విజయవంతమయ్యింది. అప్పటి వరకు స్థిరపడిన భావన ఏమిటంటే అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలోనే మొదట విప్లవాలు వస్తాయనిబీ వెనుకబడిన దేశాలలో, మొదట అవి పెట్టుబడిదారి దేశాలుగా మారి, అక్కడ బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలు జరిగాకనే శ్రామిక వర్గ విప్లవాలకు అవకాశం వస్తుందని. ఇది మార్క్స్ చెప్పిన గతి తార్కిక భౌతిక వాదంలోని చరిత్ర పరిణామ గమనం. అలా చూస్తే, ఆనాటికి బాగా చైతన్యవంతమైన కార్మిక వర్గం ఉన్న జర్మనీలో శ్రామిక వర్గ విప్లవం రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అంచనావేసారు. జార్ చక్రవర్తి పాలనలో, అంతగా పారిశ్రామిక ప్రగతి లేని రష్యాలో విప్లవాన్ని తెచ్చేందుకు లెనిన్ మార్క్సిజపు ఈ సాధారణ సూత్రీకరణను విస్తృతపరిచాడు. 'ఇంతవరకు తత్వవేత్తలు ప్రపంచాన్ని నిర్వచించారు అసలు విషయ మార్చడం' అన్నాడు మార్క్స్. స్వీయ సంకల్పంతో మార్పును తేగల మానవుల శక్తిని మార్క్స్ గుర్తు చేస్తున్నాడు. పరిణామం తనంత తాను జరిగే వరకు ఎదురుచూడవలసిన అవసరం లేదు. రష్యన్ పరిస్థితులకు మార్క్స్‌ను అన్వయించడంలో లెనిన్ ఈ పనే చేసాడు. శ్రామిక వర్గ విప్లవం విజయవంతం కావాలంటే దాని వెనుక బలమైన శ్రామిక వర్గ పార్టీ ఒకటి ఉండాలని లెనిన్ గుర్తించాడు. దాని నిర్మాణానికి కావలసిన నిర్మాణ సూత్రాలను రూపొందించి, ఆచరణలో పెట్టి చూపించాడు. 1917 అక్టోబర్ విప్లవం విజయవంతం అయిందంటే అందుకు ప్రధాన కారణం ఆయన అంతకు చాలకాలం ముందే నిర్మించి సిద్ధం చేసిన పార్టీ ఉండటమే. అందుచేతనే ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు లెనిన్ నిర్మాణ సూత్రాలను అనుసరించే ప్రయత్నం చేస్తూ ఉంటాయి. పటిష్ఠమైన కార్మిక వర్గ పార్టీ ఉన్నప్పుడు, పరిస్థితులు కలిసి వచ్చినప్పుడు ఒక వెనుకబడిన దేశంలో కూడా విప్లవాన్ని తీసుకురావచ్చని చెపుతూ అందుకు కావలసిన సైద్ధాంతిక ప్రాతిపదికలను లెనిన్ అభివృద్ధి చేసాడు. మొదటి ప్రపంచ యుద్ధం రాబోతుందని అంచనా వేసి, ప్రపంచాన్ని ఎలా పంచుకోవాలన్న పెట్టుబడిదారుల యుద్ధంగా దానిని లెనిన్ అభివర్ణించాడు. ఈ యుద్ధంలో రెండు వైపులా సైనిక దుస్తులలో ఉండేది కార్మికులేనని, కనుక తుపాకులను తమ దేశాల పెట్టుబడిదారులపై ఎక్కుపెట్టాలని అన్నాడు. అందుకే యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చండంటూ పిలుపునిచ్చాడు. ముందు అందరూ నిజమేన్నారు కాని యుద్ధం బద్దలు కాగానే సోషల్ డెమోక్రటిక్ పార్టీలు దేశభక్తి పేరుతో ఆయా దేశాల పెట్టుబడిదారుల వెనుక మోహరించారు, ఒక్క రష్యాలో తప్ప. మొదటి ప్రపంచ యుద్ధం ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని రష్యాలో విప్లవ విజయాన్ని సాధించాడు లెనిన్. ఆయన రాజకీయ రంగం మీదకు వచ్చేసరికి పెట్టుబడిదారీ దేశాలు సామ్రాజ్యవాద దేశాలుగా మారాయి. 'పెట్టుబడిదారి వ్యవస్థ అత్యున్నత రూపం సామ్రాజ్యవాదం' అని విశ్లేషిస్తూ ఆయన రూపొం దించిన 'వలసవాద సిద్ధాంతం'వలస దేశాలలోని జాతీయవాదులకు, ఆయా దేశాల కమ్యూనిస్టు పార్టీలకు దిశా నిర్దేశం చేసింది. జాతుల సమస్యను ప్రస్తావించి, 'విడిపోయే హక్కుతో సహా కలసి ఉండే' హక్కు ఉన్నదని చెపుతూ, సోవియట్ రాజ్యాంగంలో పొందుపర్చి, సామ్రాజ్యవాద దేశాల పాలకులను సవాల్ చేసాడు. అసమానతలు లేని సమాజం ఇక ఒక ఆదర్శం మాత్రమే కాదు అది ఒక 'వాస్తవం' అని ప్రపంచ మానవాళి ముందు నిలిపి చూపాడు. ప్రజల మేలు కోసం 'పార్టీ', సోషలిజం నిర్మాణం కోసం 'రాజ్యం' పని చేయాలని లెనిన్ కోరాడు. తన శరీరం పని చేస్తున్న ఆఖరి క్షణం వరకు అందుకే జీవించాడు. అనారోగ్యంపాలై కోలుకోగానే పాత రష్యన్ జారిస్ట్ ఫ్యూడల్ బ్యురాక్రసి ధోరణులకు పార్టీ, ప్రభుత్వం ఎలా గురౌతున్నదీ విమర్శ పెట్టడంలో ఎలాంటి మొహమాటం చూపలేదు. ఆ విమర్శనాత్మక ఆఖరి రచనలు లెనిన్ మరణానంతరం ముప్పై ఏళ్ల తరువాత వెలుగుచూసాయి. మార్క్స్, ఏంగిల్స్ కమ్యూనిస్టు భూతం యూరోప్‌ను భయపెడుతున్నదని కమ్యూనిస్ట్ ప్రణాళికలో రాశారు. రష్యన్ బోల్షివిక్ విప్లవం ప్రపంచంలోని అన్ని దేశాల దోపిడీదారులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. వారు లెనిన్‌ను, బోల్షివిక్ విప్లవాన్ని ద్వేషించారు. తమ దేశాలలో, వలస దేశాలలో దాని ప్రభావం పడకుండా ఉండేందుకు తమంతతాముగా శ్రామిక ప్రజలకు రాయితీలు ఇవ్వవలసి వచ్చింది. ప్రజల సంక్షేమం 'రాజ్యం' బాధ్యత అని చెప్పుకోవలసి వచ్చింది. లెనిన్ 53ఏళ్లకే మరణించాడు. విప్లవం విజయవంతమైన తరువాత ఏడేళ్ళు మాత్రమే జీవించి ఉన్నాడు. అందులో చివరాఖరి రెండేళ్ళు అనారోగ్యం.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# విజయవాడకు ప్రపంచ ఖ్యాతి తెస్తున్న అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ


ప్రపంచ చరిత్రలో జనవరి 19వ తేది విజయవాడ అంబేడ్కర్ నగర్‌గా వెలుగొందుతుంది. ప్రత్యామ్నాయ సంస్కృతీ నిర్మాణంలో స్వాతంత్ర్యం తర్వాత కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వెలుగొందిన అంబేడ్కర్ శిల్ప నిర్మాణం అత్యున్నతమైంది, విస్తృతమైంది. దక్షిణ భారతదేశానికి నడిబొడ్డులో వున్న విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం, ఆవిష్కరణ, స్మృతివన వికాసం చెరపలేని సంఘటన. అశోకుని సాంచీ స్తూపానికి ఎంత పేరు వస్తుందో విజయవాడలోని స్మృతివనానికి అంతే పేరు వస్తుందనడానికి అతిశయోక్తి లేదు. నిజానికి అశోకుని కాలం చారిత్రక కాలంగా గుర్తించడానికి కారణం బౌద్ధ స్థూప నిర్మాణమే. ఒకసారి మనం చరిత్రలోకి వెళ్తే బౌద్ధ స్తూప వాస్తు చరిత్రలో అశోకుడి కాలం ఒక ముఖ్యమైన దశగా అభివర్ణించవచ్చు. పాత మట్టి స్తూపాలను తిరిగి నిర్మించడం జరిగింది లేక ఇటుకలతో వాటిని పెద్దవి చేయటం జరిగింది. వైశాలీ, పిప్రాహ్వాలలోని తవ్వకాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తాయి. అమరావతిలో దొరికిన అశోకుడి శాసనమనిపించే శకలం ఇక్కడ వున్న స్తూప ఆరామ సముదాయం బహుశ అశోకుడి కాలానికి చెందినదై వుండవచ్చని సూచిస్తుంది. సారనాథ్‌లో అశోకుని స్తంభం ఒకటి వున్నది. అక్కడి ధర్మరాజిక, ధామేజ్ స్తూపాలు మౌర్యుల కాలంనాటికి వున్నట్టు కన్పిస్తుంది. రాజగిర్‌లో దిబ్బకు పశ్చిమ భాగంలో మౌర్యుల కాలపు రకానికి చెందిన ఇటుకలు కనిపిస్తాయి. ఆ స్థలం కూడా ఒక స్తూపమయి వుండవచ్చు. వాయవ్యంలో టాక్సిలా వద్ద వున్న ధర్మరాజిక స్తూపపు మూలాలు కూడా ఈ కాలానికి చెందినవే అయి వుండవచ్చు. నిజానికి భారతదేశ చరిత్రలో సాంస్కృతిక విప్లవం బౌద్ధ నుండే ప్రారంభమైంది. హిందూ మతోన్మాదం బౌద్ధ శిల్పాలను, స్తూపాలను, చైత్యాలను, ఆశ్రమాలను హింసాత్మకంగా కూల్చివేసింది. కానీ మళ్లీ డా॥బి.ఆర్.అంబేడ్కర్ శిల్పంలో ఒక ప్రత్యామ్నాయ ప్రకాశిత, విభాసిత శిల్ప కాంతులు వెల్లి విరుస్తున్నాయి. అంబేడ్కర్ విగ్రహమే ఒక విశ్వవిద్యాలయంలా వుంటుంది. ఆయన వ్రేలు ఒక ప్రశ్నోపనిషత్తు. ఆయన కళ్లల్లో సూర్యకాంతులున్నాయి. ఆయన నవ్వులో నక్షత్ర మండలం ప్రకాశిస్తుంది. ఆయన విగ్రహం విద్యా వికాసానికి నిలువెత్తు నిదర్శనం. ఆయన ప్రపంచ మానవుడు. లండన్ హౌస్ ఆఫ్ కామన్స్ ముందు డా॥బి.ఆర్.అంబేడ్కర్ నిలువెత్తు విగ్రహం భారతదేశ వ్యక్తిత్వాన్ని ప్రకాశింపచేస్తుంది. లండన్ మ్యూజియం లైబ్రరీలో ఆయన చిత్రపటం ప్రపంచ మేధావుల పంక్తిలో మెరుస్తుంది. లండన్ ఇండియన్ హౌస్‌లో ఆయన బంగారు విగ్రహం ఆయన జీవన సాఫల్యతకు గుర్తుగా వుంది. అంబేడ్కర్ పోరాటం ద్వారానే అధికారం ప్రతిష్ఠ జరుగుతుందని నొక్కి వక్కాణించాడు. దళితులు దేవుడిపైన లేక సూపర్ మాన్ పైన ఆధారపడకండి! అని హెచ్చరించాడు. సూర్యుడిలా స్వయం ప్రకాశిత స్వామిలాగా కాంతికోసం ఆరాటపడకండిమీపై మీరు విశ్వాసం వుంచుకొని నడవండి ఎవరిపైనా ఆధారపడకండి నిజాయితీగా వుండండి ఎప్పుడూ సత్యాన్ని ఆశ్రయించండి అని అంబేడ్కర్ పిలుపునిచ్చారు. ఆయన ప్రతి మాట ఒక సూక్తిలా వుంటుంది. కబీరులోని సూక్తి నిర్మాణం ఆయన రచనల్లో మనకు కనిపిస్తుంది. ఆయన ఉపన్యాసాలు దీర్ఘ కవితల్లా సాగుతాయి. నిజానికి తెలుగు ప్రజలు అంబేడ్కర్ రచనలు కంఠతా పెట్టవలసి



వుంది. ఆయన మాటలు గుండె దివ్వెలను వెలిగిస్తాయి. మెదడును మేల్కొలుపుతాయి. ఆకాశనక్షత్రాల్లా వెలిగే స్ఫూర్తినిస్తాయి. ఆయన మాటల్లోని శక్తి ఆయన నిజాయితీనుండే ప్రవహించింది. అంబేడ్కర్ ఒక ప్రవక్త దార్శనికుడు. ఆయన ఒక జీవన వ్యవస్థల నిర్మాత అణగారిన ప్రజల గుండె దివ్వెలు వెలిగించిన భానుడు. ఆయన జీవించిన కాలంలోనే గాక ఆ తరువాత కాలాన్ని వెలిగించడానికి తన అక్షర సముచ్చాయాన్ని నిర్మించిన మేధావి. జాన్‌డ్యూయిని అధ్యయనం చేసిన అంబేడ్కర్ ప్రజాస్వామ్య లౌకికవాది. భారత ఉపఖండంలో తన సౌజన్యం ద్వారా, రక్తపాతాన్ని నివారించి, నిర్మాణాత్మక సామాజిక విప్లవాన్ని ఆయన నడిపించారు. ఇకపోతే అంబేడ్కర్ పార్క్‌ను మాయావతి గవర్నమెంట్ 125 కోట్ల బడ్జెట్‌తో రూపొందించింది. అది ప్రత్యామ్నాయ సంస్కృతిని ఆ పార్కు విస్తరించింది. అంబేడ్కర్, మహాత్మాపూలే, పెరియార్, నారాయణ్‌గురూ, సాహుమ హరాజ్ వంటి వారినే కాకుండా ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ఎందరో పోరాట వీరుల విగ్రహాలను ఆ పార్క్‌లో ఆవిష్కరించారు. ప్రత్యామ్నాయ సంస్కృతికి ఆ పార్కు నిలువెత్తు సాక్ష్యంగా నిలబడింది. వ్యక్తిత్వ నిర్మాణానికి సాంస్కృతిక విప్లవ పునరుజ్జీవానికి సాహిత్యంతోపాటు శిల్పసంపద కూడ ఎంతో ఉపయుక్తం కొన్ని శిల్పాలు మానవ మస్తిష్కాన్ని ప్రజ్వలింపచేస్తాయి. మనం ఒక శిల్పాన్ని తథేకంగా చూసినప్పుడు మనలో ఆ భావోద్రేకాలు కలుగుతాయి. బుద్ధుని విగ్రహాన్ని, అంబేడ్కర్ విగ్రహాన్ని దర్శిం చినవాళ్ళు ఒక సాత్వికతను పొందుతారు. మనము విద్యావంతులం అవ్వాలి అనే కోరిక కలుగుతుంది. భారతదేశంలో చిత్రలేఖనానికి చాలా ప్రాధాన్యత వుంది. భారతీయులెందరో శిల్పులుగా, చిత్రలేఖకులుగా ప్రసిద్ధి చెందారు. భారతదేశంలోని ఆర్కిటెక్చర్ ప్రపంచ దేశాల్లో ఉన్న ఆర్కిటెక్చర్‌లను సమన్వయం చేసుకుంది. భారతదేశానికి వలస వచ్చిన కుషానులు, అరబ్బులు, తరుష్కులు, పారసీకులు ఎందరో భారతీయ శిల్ప సౌందర్యానికి మురిసిపోయారు. వారి శిల్పనైపుణ్యాలు, భారతీయ శిల్ప నైపుణ్యానికి సమన్వయించారు. ముఖ్యంగా బౌద్ధ శిల్పానికి ఎక్కువ ప్రాధాన్యం వచ్చింది. క్రీ.పూ. 2వ శతాబ్దిలోనే అమరావతిని బౌద్ధ శిల్పదృష్టితో రూపొందించారని కావ్యకర్తలు అభిలషించారు. భారతదేశంలో ఈనాడు ప్రత్యామ్నాయ శిల్పసంపద అభివృద్ధి చెందింది. శిల్పంలో తిరుగుబాటు. శిల్పంలో ఆవేదన తీసుకువస్తున్నారు. ఇకపోతే ఈ అంబేద్కర్ స్మృతివన రూపకల్పన మీద ఒక కథ వుంది. నేను లండన్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అంబేద్కర్ శతజయంతికి హాజరైన తర్వాత ఇండియన్ హౌస్‌లో అంబేద్కర్ బంగారు విగ్రహాన్ని చూసిన తర్వాత భారతదేశంలో అంబేడ్కర్ విగ్రహాన్ని విస్తరింప చేయాలనే పట్టుదల వచ్చింది. నేను నివసిస్తున్న లుంబినీవనానికి అంబేడ్కర్ రీసెర్చ్ సెంటర్ అని పేరుపెట్టి ఆ తర్వాత అంబేడ్కర్ శిల్పశాలను కూడా నిర్మించాము. నత్తా రామేశ్వరంనకు చెందిన మహా శిల్పి వడయార్ గారి శిల్ప సామర్థ్యంలో కొన్ని వందల విగ్రహాలు గ్రామాలకు సరఫరా చేసారు. ప్రతి ఊరిలో అంబేడ్కర్ వుండే ప్రయత్నం చేసాము. ఈ సందర్భంగానే అంబేడ్కర్ 150 అడుగుల విగ్రహాన్ని ఉమ్మడి రాష్ట్రం సచివాలయం ముందు వేయాలని చంద్రబాబు గారి హయాంలో పోరాటం చేసాము. 40 రోజులు సచివాలయం ముందు ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ధర్మా చేసింది. అంబేడ్కర్ యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, అన్ని పార్టీలు సపోర్ట్ చేసాయి. అయితే అంబేడ్కర్‌కి వ్యతిరేక భావాలున్న హిందూ మూఢాచార భావవాది, అగ్రవర్ణ కుల అహంకారి, రాజకీయ కపటి, మానవ వనరుల విధ్వంసకుడు, ప్రకృతి వనరుల దోపిడీదారుడు, నేర రాజకీయ కోవిదుడు, దళిత ద్రోహి నారా చంద్రబాబు నాయుడు అంబేడ్కర్ విగ్రహానికి బదులు మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అయితే ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఏ విషయంలోనూ పట్టుదల వదలదు. ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడింది. ఆ తర్వాత రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అప్పుడు కేసీఆర్‌తో తెలంగాణ పోరాట బంధం వుంది. మళ్ళీ రెండు రాష్ట్రాల్లో 150 అడుగుల విగ్రహం కోసం, 25 ఎకరాల పొలం కోసం, స్థలం కోసం పోరాడాము. కేసీఆర్ గారు తెలంగాణ సచివాలయం ముందే అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా కూడా నా పేరు ప్రస్తావించారు. ఒక పూర్వ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మా పోరాటానికి దిగివచ్చి వినుకొండలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభకు ఇచ్చారు. అయితే ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ స్థలాన్ని తిరిగి ఇచ్చి మీరే సచివాలయం ముందు అంబేడ్కర్ స్మృతి వనాన్ని 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించాలని ప్రతిపాదన చేసింది. అయితే చంద్రబాబు అమరావతి మూలలో స్థలం కేటాయించారు. తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చింది. ఈ ప్రభుత్వం విజయవాడ నడిబొడ్డులో అంబేడ్కర్ విగ్రహానికి పూనుకొని నిర్మించింది. జనవరి 19వ తేదీన ఆవిష్కరణ జరగడం ఒక చారిత్రాత్మక సంఘటన. అంబేడ్కర్ విగ్రహ నిర్మాణంతో విజయవాడకు ప్రత్యామ్నాయ సంస్కృతి ప్రజ్వలనం వస్తుంది. అంతేగాకుండా చైనా, టిబేట్, థాయ్‌లాండ్, జపాన్, జర్మనీ, బర్మా, శ్రీలంక దేశాల నుండి యాత్రికులు వస్తారు. ఇక విజయవాడ భారతదేశానికే తలమానికమైన నగరంగా వెలుగొందుతుంది. కుల, మత, జాతి లింగ భేదాలు తరమబడతాయి. ప్రపంచంలో పేరెన్నికగన్న నగరాల్లో ఒకటిగా కీర్తించబడుతుంది. విద్యావ్యాప్తి పెరుగుతుంది. ఒక సందర్భంలో అంబేడ్కర్ తన తండ్రి గురించి చెప్తూ విద్య ప్రాముఖ్యతపై బాబాసాహెబ్ అంబేడ్కర్ నా తండ్రి తరంపై చెరగని ముద్రవేశారు. ఎంతో లోతుగా వారిని ప్రభావితం చేశారు. 'బోధించు, సమీకరించు, పోరాడు' అనేది కేవలం నినాదంగా మిగిలిపోలేదు. మొత్తం దళిత సమాజానికి ఆ మూడు ఆజ్ఞలు పవిత్ర ప్రమాణాలైనాయి. అందువల్లే మా తండ్రి మా చదువుల పట్ల ఎంతో జాగ్రత్త, ప్రత్యేక శ్రద్ధ వహించారు. మేము సరిగ్గా చదవక తక్కువ మార్కులు తెచ్చుకుంటే మమ్మల్ని తీవ్రంగా కొట్టడానికి ఆయన సందేహించే వారు కాదు. బాగా మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు ఆయన మమ్మల్ని ప్రత్యక్షంగా పొగిడేవాడు కాదుగాని ఆయన ముఖం దేదీప్యమానంగా వెలిగిపోయేది. ఆయన కళ్ళు ప్రేమతో, గర్వంతో తళతళలాడేవి. అంబేడ్కర్ స్మృతివనం ఏమి చెప్తుందంటే పిల్లల్ని విద్యావంతులు చేసుకోండి. కుల,మత బేధాలు లేని సమసమాజాన్ని నిర్మించుకోండి. హింసలేని కరుణ, ప్రజ్ఞ, నీతి, ఆత్మీయత, అనుబంధం కలిగిన భారత రాజ్యాంగ సూత్ర నిబద్ధమైన ఒక సమాజాన్ని నిర్మించుకోండని వెలుగెత్తి చాటుతుంది. ఇక విజయవాడ అంబేడ్కర్ నగర్ అవుతుంది. ప్రపంచ కీర్తిని పొందుతుంది. అంబేడ్కర్ స్మృతి వనంలోని లైబ్రరీ, అంబేడ్కర్ చిత్రపటాల దృశ్య మాలిక సందర్శనం అంబేడ్కర్ సమావేశ మందిరం ప్రపంచ పర్యాటకులకు దృశ్యమాన సౌందర్యం. జ్ఞానభాండగార సదృశ్యం. బహుముఖ వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఒక ఆంధ్రప్రదేశ్ ప్రపంచ చిత్రపటంలో ఓ వెలుగుతున్న ప్రత్యామ్నాయ వెలుగుల సంద్రం. ఆ వెలుగుల తరంగాలలోకి మనము ప్రకాశిద్దాం. ప్రజ్వరిల్లుదాం, ప్రమోదిద్దాం. ఇక పదండి ముందుకు అంబేడ్కర్ ఆశయాలతో...

**కత్తి పద్మారావు.**

# పీచే ముడ్




గుంపుల నుండి గూడెంల దాకా
జనపదాల నుండి రాచరికాల దాకా
నియంతృత్వాల నుండి ప్రజాస్వామ్యాల దాకా
పురోగమించామనుకున్నామిన్నాళ్ళు
మానవ వికాస చరిత్రను గొప్పగా
చెప్పుకున్నామిన్నేళ్ళు.
మళ్లీ వెనక్కి మరలుతున్నామా!
తిరోగమనమే పురోగమనమనే భ్రమల్లో
తూగుతున్నామా!
ప్రజాస్వామ్యాల్లో మొలుచుకొస్తున్న నియంతలు
నియంతృత్వాల్లో పేట్రేగుతున్న జీహాదీలు
మధ్యయుగాల ఆలోచనా పునాదులపై
వెలుస్తున్న కొత్త భవంతులు

ఉన్మాదం అక్షింతలుగా గడపగడపను
పలకరిస్తున్న వైనాలు.
రాజ్యమే మతమై
మతమే రాజ్యమై
లౌకికత్వం సమాధై
సహనం ఆవిరై
ప్రజాస్వామ్యం అపహాస్యమై
పెచ్చరిల్లుతున్న విచలిత గీతికల హోరు.
యోధులెందరో ముసుగుతన్నారు
భక్తి రక్తిలో తడిసి మురిశారు
అక్షింతలు నెత్తిన జల్లుకొని పునీతులయ్యారు
మెజారిటీ వాదంలో ఓట్ల వేటకు తెడ్డు పట్టారు
గెలుపు బాటకు నామ జపం తప్పదని నమ్మారు.

అప్పుడు ఇప్పుడు ఎల్లప్పుడు
మతం అధికార సౌధాల పైకెగబాకేందుకు
అంది వచ్చిన ఆయుధం
మతం మూర్తీభవించిన ఉన్మాద కేంద్రం
మతం ప్రజల పాలిట మత్తు మందు
మతం శస్త్ర చికిత్సకు లొంగని రాచపుండు.

# రెండుగా చీలనున్న వైఎస్ కుటుంబం!

కడప, జనవరి 20, ప్రజాపాలన ప్రతినిధి : వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవాన్ని తెచ్చేందుకు బాధ్యతలు తీసుకున్న తర్వాత ఏపీలో రాజకీయం అనూహ్యంగా మారిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఏపీలో జీరో. నిజానికి కాంగ్రెస్ లేదు కానీ కాంగ్రెస్ క్యాడర్ అంతా పటిష్టంగా ఉంది. కాకపోతే ఆ క్యాడర్ అంతా జగన్మోహన్ రెడ్డి వైపు ఉంది. వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకోవడం కాంగ్రెస్ కు నాయకత్వ అంటూ లేకపోవడంతో క్యాడర్ అంతా జగన్ వైపు వెళ్లిపో?యరు. కాంగ్రెస్‌కు మద్దతుగా ఉన్న వర్గాలే ఇప్పుడు వైసీపీకి మద్దతుగా ఉంటున్నాయి. ఈ క్రమంలో షర్మిల కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తెచ్చేందుకు రంగంలోకి దిగారు. అంటే నేరుగా తన అన్న పెట్టిన వైఎస్అర్ కాంగ్రెస్ ను కాంగ్రెస్‌గా మార్పు చేయాలన్న లక్ష్యంతో దిగుతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో షర్మిల అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ సాధ్యం కాలేదు. కానీ రాజకీయాల్లో అడుగు పెట్టిన తర్వాత బలం ఎక్కడ ఉందో చూసుకుని అక్కడ బరిలోకి దిగడం వ్యూహం. షర్మిల ఆ వ్యూహాన్ని పక్కాగానే అందుకున్నారు. తండ్రి బలోపేతం చేసిన పార్టీనే అందుకు ఆయుధంగా మలుచుకుం టున్నారు. అయితే షర్మిలకు నల్లేర మీద నడక కాదు.. ఎన్నో సవాళ్లను అధగమించాల్సి ఉంటుంది. ఆ విషయం ఆమెకు తెలియక కాదు. కానీ అన్నింటినీ ఆలోచించిన



తర్వాతనే ఆమె రంగంలోకి దిగి ఉంటారు. షర్మిల తెలంగాణలో పార్టీ పెడతారని ఎవరూ అనుకోలేదు. ఎందుకంటే ఆ ఆలోచనే కాస్త విభిన్నంగా ఉంది. అందుకే అందరూ ఆశ్చర్యపో యారు. అసలు చాన్సే ఉండదని ఎంతో మంది చెప్పి ఉంటారు. కానీ షర్మిల తన ప్రయత్నాల్లో లోపం రానీయలేదు. మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశారు. తెలంగాణ రాజకీయాల్లో స్పేస్ లేకపోవడంతో షర్మిల ప్రయత్నాలు ఫెయిల్ అయ్యాయి. కానీ ఆమె పట్టుదల మాత్రం రాజకీయవర్గాలను ఆశ్చర్య పరిచింది. ఏ మాత్రం అనుకూ లంగా లేని పరిస్థితుల్లో ఆమె చూపించిన పట్టుదల ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చూపిస్తే ఖచ్చితంగా ప్రభావం చూపిస్తుందని ఎక్కువ మంది భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకుంటే తాను ప్రధానంగా పోరాడాల్సింది సోదరుడు జగన్ పైనేనని షర్మిలకు తెలియనిదేమీ కాదు. అన్నీ ఆలోచించే షర్మిల రంగంలోకి దిగి ఉంటారు. అందుకే మొహమాటాలు పెట్టుకునే పరిస్థితి ఉండదని భావిస్తున్నారు. ప్రభుత్వ తీరుపై విరుచుకుపడే అవకాశాలు ఉన్నాయని చెప్పుకోవచ్చు. షర్మిల ఇప్పుడు బాధ్యతలు చేపట్టారు కానీ.. ఆమెకు సమయం చాలా తక్కువ ఉంది. మరో నెలలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే చాన్స్ ఉంది. మహా అయితే నెలన్నర సమయం ఉంది. మార్చి పదో తేదీకి ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. ఆ తర్వాత తొలి విడతలోనే ఎన్నికలు పూర్తయిపోతాయి. అంటే గట్టిగా రెండు నెలలు మాత్రమే షర్మిలకు సమయం ఉంది. ఈ లోపు కాంగ్రెస్ ఎంతగా పుంజుకునేలా చేస్తే ఆమె రాజకీయ జీవితానికి అంత భరోసా వస్తుంది. అం దుకే. .షర్మిల ఈ రెండు నెలలు తీవ్రంగా పోరాడే అవకాశం ఉంది.షర్మిల రాజకీయంగా బలపడా లంటే ముందు సొంత గడ్డపై గట్టి పట్టు సాధించాలి. అంటే కడప జిల్లాలో ఆమె తనదైన ముద్ర వేయాల్సి ఉంటుంది. ఎన్నికల్లో పోటీ చేయకపోతే ఎంత రాజక యం చేసిన వృధా అవుతు ంది. ఆ విషయం ఆమెకు తెలుసు. అందుకే వచ్చే ఎన్నికల్లో కడప పార్లమెంట్ లేదా పులివెందుల అసెంబ్లీ నుంచి పోటీ చేయడానికి రెడీ అయినట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో మరో సోదరి , వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీతను కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. తండ్రిని హత్య చేసిన వారిపై అలుపెరగని న్యాయ పోరాటం చేస్తున్న ఆమె రాజకీయ రంగం లోనూ తేల్చుకో వాలని అనుకు ంటున్నట్లుగా చెబుతున్నారు. నిజానిక సునీత డాక్టర్ గా ఉన్నారు కానీ ఎప్పుడూ రాజకీయాల గురించి ఆలోచిం చలేదు. ఎప్పుడూ మీడియా ముందుకు కూడా రాలేదు. కానీ తండ్రి హత్య తర్వాత ఆమె అసామాన్యంగా పోరాడు తున్నారు. కుటుంబంలో కూడా మద్దతు రావడంతో ఆమె రాజకీ యాలో్ లనూ అడుగు పెట్టాలని అనుకుం టున్నారు. వైఎస్ సునీత కూడా కాంగ్రెస్ పార్టీలో చేరబో తున్నారని అటున్నారు. షర్మిల, సునీత పులివె ందుల అసెంబ్లీ, కడప పార్లమెంట్ నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయం టు న్నారు.వైఎస్ సునీత, వైఎస్ షర్మిల కాంగ్రెస్ తరపున ఎన్నికల బరిలో దిగితే కడప జిల్లాలో ఫ్యామిలీ వార్ జరుగు తుంది. వైఎస్ చనిపోయిన తర్వాత వివేకానందరెడ్డి కాంగ్రెస్ లోనే ఉండిపోయారు. అప్పట్లో పులివెం దుల ఉపఎన్నికల్లో వివేకాన ందరె డ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. ఓడిపోయారు. కానీ అప్పట్లో ప్రజల్లో విపరీతమైన సానుభూతి ఉంది. కుటుంబం కూడా వైఎస్ జగన్ వెంటే ఉంది. కానీ ఇప్పుడు వైఎస్ కుటుంబం.

## సింహపురిలో రెబల్స్ బెడద

నెల్లూరు, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి :వైసీపీకి కంచుకోట లాంటి సింహపురిలో ముగ్గురు ఎమ్మెల్యేలు రెబల్?గా మారారు. వారంతా టీడీపీతో కలిశారు. ఇపుడు మరో వికెట్ పడుతుందా.. అంటూ డిస్కషన్ నడుస్తోంది. సీనియర్ మోస్ట్ లీడర్, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కేంద్రంగా ఈ చర్చ జరుగుతోంది. అయితే ఆ వార్తలకు ఎంపీ ఇస్తున్న క్లారిటీ ఇదే.. ఆదాల ప్రభాకర్ రెడ్డి.. పాతికేళ్ళుగా రాజకీయాల్లో ఉంటున్నారు. జిల్లాలో సీనియర్ నేత. 1999లో అల్లూరు నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీచేసి గెలుపొందారు. మంత్రిగా కూడా పనిచేశారు. 2004లో నియోజకవర్గం.. అలాగే పార్టీ మారి కాంగ్రెస్ నుంచి సర్వేపల్లిలో మాజీమంత్రి సోమిరెడ్డిపై రెండు సార్లు విజయం సాదించారు. 2019లో వైసీపీ తరపున నెల్లూరు పార్లమెంట్ నుంచి పోటీచేసి గెలుపొందారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి పోల్ మేనేజ్మెంట్?లో ఎక్స్పర్ట్ అనే పేరుంది. ఒక్క సారి మినహా పోటీచేసిన ప్రతిసారీ ఆదాల గెలుస్తూనే వచ్చారు. 2019 ఎన్నికలకు కొద్దిరోజులు ముందు టీడీపీ వీడి వైసీపీలో చేరారు. నెల్లూరు లోక్ సభ నుంచి గెలుపొందారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీకి దూరం కావడంతో నెల్లూరు రూరల్ ఇంచార్జ్?గా ఆదాల ప్రభాకర్ రెడ్డిని నియమించారు అధినేత జగన్. నెల్లూరు రూరల్ నుంచి ఈ సారి ఎన్నికల్లో పోటీలో దింపింది అధిష్టానం. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీకి దూరమవడం.. ఆదాల కూడా పార్టీని వీడుతారంటూ వస్తున్న వార్తలతో డిస్కషన్ బాగానే జరిగింది. అయితే ఆదాల ఈ వార్తలపై మీడియాకు క్లారిటీ ఇచ్చారు. అయితే ఆదాల కోసం టీడీపీ గట్టిగానే ప్రయత్నాలు చేసింది. అడిగిన చోట టికెట్టు ఇస్తామని చెప్పినా ఆదాల మాత్రం పార్టీ మారడానికి ససేమిరా అన్నారట. దీంతో మళ్లీ ఆదాల వేదికగా పుకార్లు మొదలయ్యాయి. నారా లోకేష్?తో ఆదాల భేటీ అంటూ ప్రచారం జరిగింది. ఈ వార్తలపై ఆదాల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రచారం చేస్తే న్యాయపరంగా చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. జరుగుతున్న ప్రచారం పట్ల ఆదాల అసలు విషయం బయట పెట్టారు. పార్టీలోకి రానందుకు టీడీపీ తనను డ్యామేజ్ చేసేందుకు మైండ్ గేమ్ ఆడుతోందని అంటున్నారు. ఒక టీమ్?ను జనంలోకి పంపి ఆదాల చివర వరకు పార్టీలో ఉండరనే మాటలను ప్రజల్లోకి చేరేలా వ్యూహంతో ఇలా చేస్తోందని తెలిపారు. టీ షాపులు, ప్రధాన కూడళ్లలో సామాన్యుల్లా కలిసిపోయిన ఒక బృందం ఆ ఎంపీని డ్యామేజ్ చేస్తోందట. తన ప్రత్యర్థులు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని అంటున్నారు.

# వెస్ట్ లో గెలిస్తే... ఇక రైట్.. రైట్..

భీమవరం, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పశ్చిమ గోదావరి జిల్లాది ప్రత్యేక స్థానం. అచ్చం తూర్పుగోదావరి జిల్లా లాగే.. ఈ జిల్లాలో మెజార్టీ సీట్లు దక్కించుకునే పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. అలా ఒకటీ రెండూ సార్లు కాదు.. దాదాపు ఐదు దఫాలుగా అదే జరుగుతూ వస్తోంది. గత ఐదు దఫాలుగా ఎన్నికల సరళిని చూస్తే.. పశ్చిమాన గెలుపు కీలక మలుపు అన్నట్టుగానే ఉంది. ఇక్కడ మెజార్టీ సీట్లు సాధించుకున్న పార్టీనే అధికారంలోకి వస్తున్న సంస్కృతి కనిపిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1999 ఎన్నికల నుంచి గత ఎన్నికల వరకు ఇదే కొనసాగింది. కాంగ్రెస్, టీడీపీతో పాటు ఇప్పుడు వైసీపీ వరకు అన్ని పార్టీలు పశ్చిమ గోదావరి జిల్లాలో అధిక స్థానాలు దక్కించుకొనే ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. దీంతో వచ్చే ఎన్నికల్లోనూ ప్రధాన పార్టీలన్నీ ఈ జిల్లాపైనే దృష్టి కేంద్రీకరించాయి. అధికార వైసీపీతో పాటు.. ఈసారి కూటమిగా బరిలోకి దిగుతున్న టీడీపీ-జనసేన ఇక్కడ మెజార్టీ సీట్లు సాధించి.. ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వ్యూహాలు రచిస్తున్నాయి.

1999లో ఏపీలో అధికారం చేపట్టిన టీడీపీ
180 సీట్లు వచ్చాయి
పశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందిన స్థానాలు 14(మొత్తం సీట్లు 16)

2004లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ
వైఎస్ సీఎం అయ్యారు, కాంగ్రెస్ కు వచ్చిన సీట్లు 188(మొత్తం సీట్లు 294)
పశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందిన స్థానాలు 12(16)

2009లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ
156 సీట్లు వచ్చాయి
పశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందిన స్థానాలు 9(మొత్తం స్థానాలు 15)

2014లో విజయం సాధించిన టీడీపీ
రాష్ట్ర విభజన తర్వాత జరిగిన తొలి ఎన్నికలు
175 స్థానాలకు గాను 102 స్థానాలు గెల్చిన టీడీపీ
పశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందిన స్థానాలు 14 (మొత్తం 15 స్థానాలు)

2019లో విజయం సాధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
175 స్థానాలకు గాను 151 స్థానాల్లో విజయం
పశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందిన స్థానాలు 13 (మొత్తం 15 స్థానాలు)

# కడప నుంచి షర్మిల పోటీ..!



కడప, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి : కొన్ని నెలల్లో ఆంధ్ర ప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో పులివెందు లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. పులివెందుల అసెంబ్లీ బరిలో మాజీ మంత్రి వివేకా సతీమణి సౌభాగ్యమ్మఉండబోతున్న తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచి పోటీ చేయించాలని వివేకా కుటుంబ సభ్యులు, అభిమానులు భావిస్తున్నట్లు సమాచారం. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జగన్ పై పోటీకి దించాలని వివేకా కుమార్తె సునీత ఆ దిశగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇదే ఆలోచనలో కొందరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేస్తున్న వివేకా అభిమానులు. సీఎం జగన్ పై పోటీ చేసేందుకు సౌభాగ్యమ్మే దీటైన అభ్యర్థని వివేకా అనుచరులు బావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.మరికొన్ని నెలల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌ల నుంచి ఎంపీలుగా ఎవరెవరు పోటీ చేస్తారనే దానిపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తూ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని విలీనం చేసిన వైఎస్ షర్మిలకు తాజాగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. షర్మిల ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే దానిపై ప్రశ్నలు తలెత్తాయి. అయితే షర్మిల కడపనుంచి ఎంపీగా పోటీ చేయాలని ఆమె బంధువులు, అనుచరులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి బలమైన అభ్యర్థి షర్మిలానేనని ఆమె అనుచరులు చెబుతున్నారు.

# షర్మిల బలప్రదర్శన

ఏపీ పీసీసీ చీఫ్ గా త్వరలోనే బాధ్యతలు తీసుకునేందుకు వైఎస్ షర్మిల సిద్ధమవుతున్నారు. ఈ నెల 22 తర్వాతే ఆమె బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. వైఎస్ఆర్ సమాధి సందర్శించి బాధ్యతలు తీసుకోనున్నారు షర్మిల. కడపకు వెళ్లే సమయంలో భారీ బలప్రదర్శన చేయాలని యోచిస్తున్నారు. పార్టీల సీనియర్లను అనుకూలంగా మార్చుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు.ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఎంపికైన షర్మిల.. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ నెల 22న బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధం చేసుకుంటున్నారు. ఈలోగా మరోసారి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలను కలిసి, తేదీని ఫిక్స్ చేసుకునే దిశగా వైఎస్ షర్మిల యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకున్నారు. అయితే, విజయవాడలో ఆంధ్రరత్న భవన్ లో పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడానికి ముందుగానే వైఎస్ఆర్ స్మృతివనం దగ్గరికి వెళ్లి వైఎస్ ఘాట్ కి నివాళి అర్పించనున్నారు షర్మిల. దీనికి సంబంధించి ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నారు. ఒక్క కడప జిల్లా నుంచే కాకుండా పక్కనే ఉన్న కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచి కూడా భారీగా జనసమీకరణ చేయటానికి, భారీ ప్రదర్శనగా వైఎస్ఆర్ సమాధి దగ్గరికి వెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు షర్మిల.పీసీసీ అధ్యక్షురాలిగా ఎంపికయ్యాక మొదటి కార్యక్రమానికి భారీ జనసమీకరణ చేపట్టాలనే నిర్ణయానికి షర్మిల వచ్చారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని తన సన్నిహితులతో చెప్పారు షర్మిల. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ, కాంగ్రెస్ పార్టీలో ఆయన ఎదిగిన విధానం, ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఏ విధంగా ఎదిగారు? ఎంతమందిని రాజకీయపరంగా పైకి తీసుకొచ్చారు? అనే అంశాలను మరోసారి షర్మిల గుర్తు చేసుకునే అవకాశం ఉంది.దీంతో పాటు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లను తనదారిలోకి తీసుకొచ్చే దిశగా షర్మిల వ్యూహం రచిస్తున్నారు. షర్మిలకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వొద్దు అని హర్షకుమార్ లాంటి కొంతమంది సీనియర్లు బహిరంగంగానే ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. అలాంటి అసంతృప్తవాదులను, సీనియర్లను తన దారిలోకి తెచ్చుకునేలా, తనపై ఉన్న వ్యతిరేకతను పూర్తిగా పోగొట్టుకునేలా షర్మిల యాక్షన్ ప్లాన్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. వారితో కలిసి ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా అడుగులు వేయటానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నారు షర్మిల.

# కాళ్ళవాపు, మచ్చలతో బాధపడుతున్న బ్రహ్మనాయుడు కాలనీ వసూలు

### రెండు నెలలుగా గ్రామ ప్రజలను భయపెడుతున్న వింత రోగం పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



కారంపూడి.. జనవరి19... ప్రజాపాలన... ప్రతినిధి : మండలంలోనిపెద్దకొదమగుండ్ల పంచాయతీ పరిధిలో గల బ్రహ్మనాయుడు కాలనీలో వింత రోగంతో కాలనీ వసూలు ఇబ్బంది పడుతున్నారు. దాదాపుగా కాలనీలో ఇంటికి ఇద్దరు చప్పున ఈ వింత రోగంతో సుమారు 200 మంది బాధపడుతున్నట్లు తెలుస్తుంది. ఈ జబ్బు యొక్క లక్షణం కాళ్లవాపు, మొహం అంత మచ్చలు, జ్వరం తదితర లక్షణాలతో ఈ ప్రాంత వసూలు ఇబ్బంది పడుతున్నారు. దాదాపుగా రెండు నెలల నుంచి బ్రహ్మనాయుడు కాలనీలో ఈ వ్యాధితో బాధపడుతూ ఇప్పటికే ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి లక్షలు ఖర్చుపెట్టిన తగ్గని పరిస్థితి. దీనితో బ్రహ్మనాయుడు కాలనీ వసూలు బిక్కుబిక్కుమంటూ భయంభయంగా బ్రతకవలసిన పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది. రెండు నెలల నుంచి బ్రహ్మనాయుడు కాలనీలో వింతరోగంతో బాధపడుతుంటే కనీసం వైద్యఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు ఈ జబ్బు దేనివలన వస్తుంది ఎందుకు వస్తుంది అనే విషయం తెలుసుకోవడంలో వైద్యఆరోగ్యశాఖ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని చెప్పవచ్చు. ఇటీవల బ్రహ్మనాయుడు కాలనీలో గ్రామోదయం కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి జోసఫ్ కుమార్ దృష్టికి ఈ ప్రాంత మహిళలు వింత రోగం సమస్యను అయన దృష్టికి తీసుకొనివెళ్ళినప్పటికి ఎటువంటి ప్రయోజనం కలగలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. గ్రామంలో ఈ వింత జబ్బుతో ప్రజలు బాధపడుతుంటే వైద్యఆరోగ్యశాఖ అధికారులు కనీసం వైద్య శిబిరన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఈ వింత జబ్బుతో బ్రహ్మనాయుడు కాలనీకి రాకపోకలు కూడా బంద్ అయినట్లు తెలుస్తుంది. గ్రామానికి సంబంధించిన బంధువులు ఎవరు కూడా ఆ గ్రామానికి రావాలి అంటే భయపడవలసిన పరిస్థితి నెలకొని ఉంది. ఈ వింత జబ్బుతో అల్లాడుతున్న గ్రామస్తులు ఇటీవల సంక్రాంతి సంబరాలకు కూడా దూరంగా ఉన్నారని తెలుస్తుంది. ఇప్పటికైనా వైద్యఆరోగ్యశాఖ అధికారులు బ్రహ్మనాయుడు కాలనీ పై ప్రత్యేక దృష్టి సారించి అసలు ఈ జబ్బు దేనివలన వస్తుంది అనే విషయాన్నీ అధికారులు గ్రహించి వింత జబ్బు నుండి తమని కాపాడాలని బ్రహ్మనాయుడు కాలనీకి చెందిన వ్యాధిగ్రాస్తులు అధికాతులను వేడుకుంటున్నారు. ఈ విషయమై గాదెవారిపల్లి పి హెచ్ సి వైద్య అధికారిని వివరణ కోరగా ఈ వింత వ్యాధి తో బాధపడుతున్నారన్నా విషయం కొందరు జర్నలిస్టుల ద్వారా తమకు తెలిసిందని గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి రక్తనమూనాలు సేకరించి రక్తపరీక్షలు చేయించడం జరుగుతుందని వైద్యఅధికారి తెలిపారు.

# ముద్రగడ టు వంగవీటి... ఆపరేషన్ ఆకర్ష్‌లో వైసీపీ తడబాటు

విజయవాడ, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి :ఎన్నికలు ముంచుకు వస్తున్న సమయంలో ఏపీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ బలోపేతం, విపక్ష పార్టీలకు కౌంటర్ ఇచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు రివర్స్ అవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన, టీడీపీ పొత్తులు గేమ్ ఛేంజర్ గా మారబోతున్నాయన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. ముఖ్యంగా కాపు సామాజికవర్గం మొత్తం ఏకతాటి పైకి వస్తుందన్న సంకేతాలు బలపడుతూండటంతో వైఎస్ఆర్‌సీపీ అధినేత సీఎం జగన్ బలమైన కాపు నేతల్ని పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ అన్ని ప్రయత్నాలు విఫల మవుతున్నాయి. జనసేన పార్టీకి, పవన్ కల్యాణ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు వైసీపీ వ్యూహాత్మకంగా క్రికెటర్ అంబటి రాయుడును పార్టీలోకి తీసుకోవాలని అనుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యంతో సీఎం జగన్‌కు వ్యాపార సంబంధాలు ఉన్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ అధినేత శ్రీనివాసన్ కొన్ని జగన్ అక్రమాస్తుల కేసుల్లో నిందితుడిగా ఉన్నారు. ఈ క్రమంలో ఉన్న సంబంధాలను ఉపయోగించుకుని అప్పటికీ ఐపీఎల్ లో ఆడుతున్న అంబటి రాయుడును రాజకీయాల్లోకి ఆకర్షించినట్లుగా తెలుస్తోంది. ఐపీఎల్‌లో కీలక మ్యాచ్‌లు ఆడుతున్న సమయంలోనే రెండు, మూడు సార్లు తాడేపల్లికి వచ్చి సీఎం జగన్ తో సమావేశం అయ్యారు. తర్వాత సీఎస్కే కప్ గెలిచిన సందర్భంలో ఆ కప్‌ను తీసుకొచ్చి సీఎం జగన్‌కు చూపించారు. ఐపీఎల్ ముగిసి నప్పుడే తన కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రాయుడు.. ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం పర్యటను చేశారు. గుంటూరు పార్లమెంట్ స్థానం టార్గెట్ గా ఆయన ఆ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటనలు చేశారు.

ఆయన పర్యటనను ఐ ప్యాక్ సభ్యులు కోఆర్డినేట్ చేశారని ఇమేజ్‌ను బిల్డ్ చేసే ప్రయత్నాలు చేశారని వైసీపీ వర్గా?లు చెబుతాయి. తర్వాత ఆయన అధికారికంగా వైసీపీలో చేరారు. కానీ పది రోజులకే రాజీనామా చేశారు. నిజానికి అంబటి రాయుడుతో పవన్ కల్యాణ్ ప్రభావానికి కొంత చెక్ పెట్టవచ్చని అనుకున్నారు. కానీ వైసీపీకి రాజీనామా చేసిన కొద్ది రోజులకే పవన్ కల్యాణ్ ను కలిసిన అంబటి రాయుడు తమ వేవ్ లెంగ్త్ కలిసిందని ప్రకటించారు. పవన్



కల్యాణ్‌తో కలిసి పని చేస్తానని కూడా చెప్పారు . దీంతో అంబటి రాయుడు ప్రయోగం వైసీపీకి వికటించినట్లయింది. ఇక పవన్ కల్యాణ్‌తోనే ఢీ అంటే ఢీ అన్నట్లుగా సవాళ్లు చేసిన ముద్రగడ పద్మనాభం ద్వారా పవన్ ప్రభావాన్ని తగ్గించి కాపు ఓట్లలో చీలిక తేవాలని సీఎం జగన్, వైసీపీ వ్యూహకర్తలు వైసిన ప్రణాళికలు కూడా రివర్స్ అయ్యాయి. నిజానికి ముద్రగడ పద్మనాభం వైసీపీకి చాలా దగ్గర. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకు వెళ్లడం ద్వారా ఆయన ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచగగలిగారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముద్రగడ కాపు రిజర్వేషన్ల గురించి మాట్లాడి వైసీపీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టలేదు. పైగా ఉద్యమం నుంచి వైదొలుగుతున్నానని ప్రకటించారు. పవన్ కల్యాణ్‌తో సవాళ్లు కూడా చేశారు. వారాహి యాత్ర సందర్భంగా తనపై పోటీ చేయాలని పవన్ కు ముద్రగడ సవాల్ చేశారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై పవన్ చేసిన విమర్శలను తాను తిప్పికొట్టారు. ఇక వైసీపీలో చేరడం ఖాయమని అనుకున్నారు. జనవరి ఒకటో తేదీన ప్రకటిస్తారని అనుకున్నారు. ఏమయిందో కానీ ముద్రగడ కూడా వైసీపీలో చేరేది లేదని ప్రకటించారు. అంతే కాదు అయితే టీడీపీ లేకపోతే జనసేనలో చేరుతాను కానీ వైసీపీలోకి వచ్చే ప్రశ్న లేదని ప్రకటించారు. టీడీపీ అంటేనే అగ్గిమీద గుగ్గిలం అయ్యే ముద్రగడ..

టీడీపీలో అయినా చేరుతానని చెప్పడం వాతావంణంలో వచ్చిన మార్పును సూచిస్తోంది. ఆయన ఏ పార్టీలో చేరుతారో ఇంకా క్లారిటీ రాలేదు కానీ.. వైసీపీకి మాత్రం దూరమయ్యారు. ముద్రగడకు కాపుల్లో ఉన్న ఇమేజ్ ను.. జనసేన ప్రభావాన్ని తగ్గించడానికి ఉపయోగించుకుందామని చేసిన ప్రయత్నాలు విఫల మయ్యా రు.అంబటి రాయుడు, ముద్రగడ పద్మనాభం మాత్రమే కాదు కాపు సామాజికవర్గంలో పలుకుబడి ఉన్న వంగవీటి రాధాను పార్టీలో చేర్చుకునేందుకు వైసీపీ హైకమాండ్ ప్రయత్నించింది. మాజీ మంత్రి కొడాలి నాని ద్వారా పూర్తి స్థాయి ప్రయత్నాలు చేసింది. అడిగిన సీటు కేటాయించడంతో పాటు మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని ఆఫర్లు ఇచ్చినట్లుగా చెబుతున్నారు. కానీ వంగవీటి రాధాకృష్ణ వీటన్నింటినీ తోసి పుచ్చారు. తెలుగుదేశం పార్టీని వీడేది లేదన్నారు. నిజానికి వంగవీటి రాధాకృష్ణను వైసీపీ అధినేత జగన్ 2019 ఎన్నికల సమయంలో వద్దనుకున్నారు. తాను వదిలి పెడితే గాలికి కొట్టుకు పోతావని ఆయన హెచ్చరించారని ఆత్మగౌరవాన్ని కించపరిచారని వంగవీటి రాధాకృష్ణ పార్టీకి రాజీనామా చేసినప్పుడు ఆరోపించారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. అందుకే స్వయంగా దూతల్ని పంపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మధ్య కాలంలో చాలా సార్లు వంగవీటి వైసీపీలో చేరుతారన్న ప్రచారం జరిగింది. వంగవీటి రాధాకృష్ణకు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ మంచి మిత్రులు. ఏదో సందర్భంలో కలిసినప్పుడు ఫోటోలు బయటకు వస్తున్నాయి. అలా వచ్చినప్పుడల్లా పార్టీ మార్పు ప్రచారం జరుగుతోంది . కానీ రాజకీయంగా లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తున్న వంగవీటి రాధా .. రూమర్స్ వచ్చినప్పుడల్లా స్పందించడం లేదు. తన పని తాను చేసుకుపోతున్నారు. టిక్కెట్ల కసరత్తులో భాగంగా కొంత మంది కాపు నేతలకు సీఎం జగన్ టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. దీంతో గోదావరి జిల్లాల్లోని కీలకమైన కాపు నేతలు పార్టీకి దూరమవుతున్నారు. జ్యోతుల చంటిబాబు, పెండెం దొరబాబు వంటి వారు తమ దారి తాము చూసుకుంటామని ఇప్పటికే ప్రకటించారు. గుడివాడ అమర్నాథ్‌కు టిక్కట్ ప్రకటిం చకుండా త్రిశంకు స్వర్గంలో ఉంచారు. కాపు నేతల విషయంలో వైసీపీ హైకమాండ్ ధోరణి సరిగ్గా లేదన్న ప్రాచరం జరుగుతోంది. అదే సమయంలో పవన్ కల్యాణ్ కాపు సామాజికవర్గ పెద్దలను ఉద్దేశించిన రాసిన లేఖ కూడా హైలెట్ అవుతోంది. తనను తిట్టిన వారికి కూడా ఎప్పుడు వచ్చినా జనసేన తలుపులు తెరిచే ఉంటాయని ఆ లేఖలో ఆఫర్ ఇచ్చారు . ఇది కూడా వైసీపీలో ఆదరణ దక్కని కాపు వర్గ నేతలకు మంచి ఆఫర్ లా కనిపిస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎలా చూసినా కీలకమైన కాపు పెద్దల్ని పార్టీలో చేర్చుకుని జనసేన పార్టీ ప్రాబల్యం వీలైనంత వరకూ తగ్గించా లని..కాపు ఓట్లలో చీలిక తీసుకు రావాలని వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా ఫెయిల వుతున్న పరిస్థితులు కనిపిస్తు న్నాయి.

## వాతావరణ సవాళ్లు....

ప్రజాపాలన ప్రతినిధి : ప్రస్తుత ప్రపంచానికి నూతన సవాల్‌గా వాతావరణ శరణార్థులు మారుతున్నారు. 2010 నుంచి ప్రపంచ వ్యాప్తంగా మంగోలియా నుండి మెక్సికో వరకూ, ఐస్ లాండ్ నుంచి సౌత్ ఆఫ్రికా వరకూ వాతావరణ శరణార్థులు పెరుగుతూ పలు దేశాల్లో నూతన సమస్యలకు కారణం అవుతున్నారు అని తెలుస్తోంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించి, అవిద్య, అనారోగ్యం, పోషకాహారం, ప్రాదేశిక సమగ్రతకు, రకరకాల వివక్షలకు, పేదరికం, మానవ హక్కుల సమస్యలకు వాతావరణ శరణార్థులే కారణం అవుతున్నారు. 2021 ఏప్రిల్ ఐక్యరాజ్యసమితి శరణార్థుల కమిషనర్ (యుయన్‌హెచ్‌ఆర్‌సి) డేటా ప్రకారం 2010 సంవత్సరం నుంచి 2 కోట్ల 15 లక్షలమంది వాతావరణ శరణార్థులుగా మారినట్లు చెబుతున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ (ఐఈపీ) అంచనా - 2018 ప్రకారం 2030 నాటికి 120 కోట్ల మంది వాతావరణ శరణార్థులుగా మారే అవకాశం ఉంది. దీనిని బట్టి వాతావరణ శరణార్థులు భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన సమస్యగా మారుతున్నారు... ప్రపంచ దేశాలు ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలి. ఈ సమస్యను ముందుగా అంచనా వేసిన ఐక్యరాజ్యసమితి "గ్లోబల్ కాంపాక్ట్ ఆన్ సేఫ్" అనే ప్లాట్ ఫాం ఏర్పాటు చేసి, సుమారు 130 దేశాల్లో వాతావరణ శరణార్థుల నిమిత్తం బ్రాంచీలు ఏర్పాటు చేసింది. 2026 నాటికి వాతావరణ శరణార్థులు ఎక్కువగా మారుతున్న 22 దేశాలలో ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తోంది.. అమెరికా-మెక్సికో మధ్య ఎక్కువగా శరణార్థులు మారుతున్నారు. మెక్సికో నుంచి అమెరికాకు గత కొన్నేళ్లుగా వేల సంఖ్యలో వలసలు ఉంటున్నాయి. సెంట్రల్ అమెరికా నుంచి అమెరికా దేశానికి ఒక్క 2022లోనే 2 లక్షల 50 వేల మంది వలసబాట పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇటీవల కాలంలో ముఖ్యంగా కోవిడ్-19 అనంతరం శ్రీలంక, మాల్దీవులు, ఫిజీ నుంచి ఇతర దేశాలకు వలసలు పెరిగాయి. ఈ వలసలకు వాతావరణ మార్పులు, తుఫాన్లు, వరదలు, కరువులు, భూకంపాలు అగ్నిపర్వతాలు, విస్ఫోటనం, అడవుల దహనం, కొండలు గుట్టలు విరిగిపడటం, మంచు తుఫాన్లు, హరికేన్లు, ఎడారీకరణ, భూతాపం, సునామీలు వంటి ప్రకృతి విపత్తులే కారణమవుతున్నాయి. మానవ తప్పిదాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా యుద్ధాలు, వివక్షలు, అసమానతలు, గ్లోబల్ వార్మింగ్ వంటివి కూడా శరణార్థులుగా మారడానికి కారణం అవుతున్నాయి. ఉద్యోగ ఉపాధి లేకపోవడం, మహిళలు బాలికలపై అఘాయిత్యాలు, అవమానాలు, ప్రభుత్వాల విధానాలు కూడా వివిధ దేశాల నుంచి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడానికి మారడానికి కారణం అవుతున్నాయి. ముఖ్యంగా వాతావరణం మార్పులను అదుపుచేయాలి. "కాప్" సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాలు అన్ని దేశాలు తూ.చ తప్పకుండా అమలు చేయాలి. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు కర్బన ఉద్గారాల అదుపునకు చర్యలు చేపట్టాలి. అడవుల నరికివేత ఆపాలి. టూరిజం పేరుతో పర్యావరణానికి హాని చేయరాదు. విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో. కొండలు గుట్టలను అస్తవ్యస్తం చేయరాదు. జోషి మఠ్‌లో ఏమి జరిగిందో మనం అందరం ఇటీవల చూసాం. భూతాపం అదుపుచేయాలి. శిలాజ ఇంధన వాడకం తగ్గించాలి. ఈ-వెహికల్స్ వాడకం పెంచాలి. సైకిల్, నడక వంటి ప్రయాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వాతావరణ శరణార్థులకు మానవ హక్కులను ప్రసాదించాలి. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ముఖ్యంగా ఆధునీకరణ పేరుతో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసాన్ని ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు యుద్ధ ప్రాతిపదికన నియంత్రించకపోతే, భవిష్యత్తులో ఈ భూమి మీద మనుషులే కాదు ఏ రకమైన జంతుజాలం మనజాలదు అందరూ గ్రహించాలి.. ఇకనైనా సమిష్టిగా మంచి వాతావరణ ఏర్పాటుకు అందరూ కలిసి పనిచేయడమే మన అందరి బాధ్యత.

## నిడదవోలులో నిలిచేది ఎలా

ఏలూరు, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి :తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా చెప్పుకునే నియోజకవర్గాల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు ఒకటి. 2009లో శేషారావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో సైతం మరోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అంతటి బలమైన టీడీపీ కేడర్ ఉండి కూడా 2019 ఎన్నికల్లో అక్కడ టీడీపీ ఓటమిపాలైంది. 2019లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జి. శ్రీనివాస నాయుడు 21 వేల 600 పైచిలుకు ఓట్ల మెజారిటీతో సిట్టింగ్ ఎమ్మెల్యే బూరుగువల్లి శేషారావుపై గెలుపొందారు. నియోజకవర్గంలో నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మూడు మండలాలు కలిపి సుమారు రెండు లక్షల ఐదు వేల మంది ఓటర్లు ఉన్నారు. కమ్మ సామాజికవర్గ ఆధిపత్యం నియోజకవర్గంలో అధికంగా కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కుందుల సత్యనారాయణ ప్రస్తుతం టికెట్ కోసం జోరుగా ప్రయత్నాలు చేసున్నారట. దీంతో ఇద్దరు నేతలలు నియోజకవర్గం పై ఫోకస్ పెంచారు. 2019లో సైతం కుందుల సత్యనారాయణ నిడదవోలు టిడిపి టికెట్ ను ఆశించారు. ఆ సమయంలో టీడీపీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే బూరుగుపల్లికే జై కొట్టింది. అయినా కుందుల పార్టీని వీడకుండా సైలెంట్‌గా ఉండిపోయారు. 2019 ఓటమి అనం




తరం మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి కొంతకాలం అజ్ఞాతం లోకివెళ్ళిపోయా రు.దాదా పు మూడు సంవత్సరాల పాటు టీడీపీ నాయకులు కానీ, కార్యకర్తలకు కానీ బూరుగుపల్లి అందు బాటులో లేరు. పార్టీ ఓటమికి ఆయనే కారణం అంటూ అప్పట్లో సొంత పార్టీ నేతలే బూరుగువల్లిపై బహిరం గ విమర్శలకు చేశారు. అదేవిధంగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం బూరుగుపల్లి కృషిచేయలేదని విమర్శలు సొంత పార్టీ నేతల్లోనే ఉన్నాయి. అదేవిధంగా 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుకను అడ్డుపెట్టుకుని కోట్లాది రూపాయలు బూరుగువల్లి సంపాదించారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపించాయి. అంతేకాక పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల విషయంలోనూ బూరుగుపల్లి చిన్న చూపు చూశారని, ఆ కారణం చేతనే 2019లో నియోజకవర్గ ప్రజలు వైసీపీకి పట్టం కట్టారని భావిస్తున్నారు. అదే సమయంలో బూరుగుపల్లి బ్రదర్స్ లో టికెట్ కోసం జరిగిన ఫైట్ సైతం టీడీపీ ఓటమికి కారణమైందని ఇప్పటికీ ఆ పార్టీ నేతలు చెప్పు కుంటారు. అయితే ఇటీవల మళ్లీ బూరుగుపల్లి యాక్టివ్ అయ్యారు. టీడీపీ ? జనసేన పొత్తు నేపథ్యంలో మరొకసారి తనకు నిడదవోలు నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. అధిష్టానం మాత్రం ఈ వ్యవహారంలో ఆచితూచి అడుగులు వేస్తుందట. ఎందుకంటే 2019 ఓటమి అనంతరం బూరు గుపల్లి సైలెంట్ అయిన సమయ ంలో నియోజకవర్గంలో పార్టీ బాధ్యతలు తన భుజస్కం దాలపై వేసుకుని కుందుల సత్యనా రాణ ముందుకు నడిపించారని ఆయన వర్గం నేతలు చెబుతు న్నారు. అంతేకాక అన్నీ తానై టీడీపీ అధిష్టానం ప్రతిష్టాత్మంగా చేపట్టిన అన్ని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్ళటం తో పాటు.. నియోజకవర్గంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకురావడానికి ఎంతగానో కుందుల ప్రయత్నించారనీ ఆయన వర్గం నేతలు అంటున్నారు. ఈసారి తప్పకుండా కుందులకే టికెట్ ఇవ్వాలని ఆయన వర్గం నేతలు పట్టుబడుతున్నారు. దాంతో ఇరు నేతల్లో ఎవరి వైపు టీడీపీ అధిష్టానం మొగ్గు చూపుతుందనే చర్చ జరుగుతోంది. ఇపుడు మరోసారి నిడదవోలులో బూరుగుపల్లికి అవకాశం ఇస్తే గెలవడం కష్టమేనని టీడీపీ అసమ్మతి నేతలు బహిరం గంగానే చెబుతున్నారు. ఈసారి తప్పకుండా టికెట్ మార్చాల్సిం దేనని కుందుల వర్గం పట్టుబ డుతుంది. తప్పకుండా కొత్త వారిని రంగంలోకి దింపాలనే ఒత్తిడి పెరు గుతుండటంతో అధిష్టానం ఆ దిశగా ఆలోచన చేస్తుందనే ప్రచారం జోరం దుకుంది. మరోవైపు నియో జకవర్గంలో కుందుల, బూరుగుపల్లి ఇద్దరి పైనా టీడీపీ నేతలు సర్వే చేయిస్తున్నట్లు చెబు తున్నారు. మరో వైపు నియోజక వర్గంలో ముఖ్యనేతల అభిప్రాయం మేరకు కొత్త వారికి అవకాశం ఇస్తుందని కార్యకర్తలు చెప్పుకుం టున్నారు. ఇది కుందుల, బూరుగు పల్లి ల్లో ఎవరివైపు అధిష్టానం.

## బాలినేనికి జగన్ మార్క్ వార్నింగ్



ఒంగోలు, జనవరి 19,ప్రజాపాలన ప్రతినిధి : ఎట్టకేలకు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి సీఎం జగన్ ను కలుసుకున్నారు. గత కొంతకాలంగా సీఎంను కలిసేందుకు బాలినేని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మూడు రోజులు పాటు విజయవాడలో హోటల్ లో ఉండి సీఎంను కలిసేందుకు బాలినేని ప్రయత్నించారు. కానీ అపాయింట్మెంట్ లభించకపోవడంతో అసంతృప్తితో హైదరాబాద్ వెళ్ళిపోయినట్లు వార్తలు వచ్చాయి. చివరకు సంక్రాంతి వేడుకలకు సైతం సొంత నియోజకవర్గం ఒంగోలుకు దూరమయ్యారు. ఇటువంటి తరుణంలో సీఎం జగన్ అపాయింట్మెంట్ లభించడం బాలినేనికి ఉపశమనం కలిగించే విషయమే. రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి బాలినేని వెంటబెట్టుకుని ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లారు. అయితే తనను కలిసిన బాలినేనికి జగన్ షాక్ ఇచ్చారు. వాసన్న ఎలా ఉన్నావ్ అంటూ ప్రశ్నించారు. ఒంగోలు నుంచి పోటీకి దిగుతావా? గిద్దలూరు వెళ్తావా? అని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే బాలినేని నీళ్లు నములుతూ మాగుంట శ్రీనివాసులు రెడ్డి విషయాన్ని ప్రస్తావించారు. ఆయన ఎంపీగా పోటీ చేస్తే బాగుంటుందని చెప్పేలోగా.. ఆయన గురించి ఎందుకబ్బా? ఆయన గురించే మాట్లాడేందుకు వచ్చావా? ఆయన గురించి అయితే మాటలు ఏమీ వద్దు.. మాగుంట ప్రస్తావన ఎందుకు? నీ సంగతి చెప్పు అని తేల్చి చెప్పినట్లు సమాచారం. ఒంగోలులో ఇళ్ల పట్టాల పంపిణీ విషయంపై స్పష్టత కావాలని బాలినేని కోరినట్లు సమాచారం. ఒంగోలులో ఇళ్ల పట్టాల పంపిణీ కోసం సేకరించిన భూమికి రూ.170 కోట్లు పరిహారంగా ఇవ్వాల్సి ఉంది. ఆ డబ్బులు ఇచ్చాకనే ఒంగోలులో పోటీ చేస్తానని నేను ప్రకటించా. ఆ డబ్బు ఇంతకుముందు ఇస్తామన్నారు అని చెప్పగా? డబ్బులు ఇస్తే ఒంగోలులో చేస్తావ్.. లేదంటేగిద్దలూరు వెళ్తావు కదా?.. ఆ డబ్బులు సంగతి చూద్దాం.. రెండు రోజుల్లో ఈ విషయంపై స్పష్టతనిస్తానని జగన్ తేల్చి చెప్పినట్లు సమాచారం. అయితే సీఎం జగన్ వ్యవహార శైలి చూసిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సీటు లేదని ఒక స్థిర నిర్ణయానికి వచ్చారు.

## దావోస్ కు ఎందుకు దూరం..?

విజయవాడ, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి : ఏపీకి కొత్త పరిశ్రమలు రావడం లేదు.. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. దీనిపై అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత ఎన్నికలకు ముందు రాష్ట్రాన్ని పెట్టుబడుల స్వర్గధామంగా మారుస్తామని జగన్ ప్రకటించారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. కానీ కొత్త పరిశ్రమలు రాలేదు. ఉన్న పరిశ్రమలు తరలిపోయాయి. పెట్టుబడులను ఆహ్వానించడంలో జగన్ సర్కార్ దారుణంగా వైఫల్యం చెందినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు నుంచి ఆహ్వానం వచ్చినా జగన్ సర్కార్ పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రపంచ దేశాలు హాజరవుతాయి. పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటాయి. అయితే జగన్ సర్కార్ ఈ ఐదేళ్లలో ఒకే ఒకసారి ఈ సదస్సుకు హాజరైంది. 2022లో జగన్ ప్రత్యేక విమానంలో దావోస్ వెళ్లారు. అయితే లండన్ లో ఉన్న తన కుమార్తెలను చూసేందుకు అప్పట్లో ఈ ట్రిప్ ప్లాన్ చేశారని అప్పట్లో విమర్శలు వ్యక్తమయ్యాయి. అప్పుడు కూడా తన స్నేహితుడు అదాని, అస్మదీయ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ తో ఒప్పందాలకు మాత్రమే పరిమితమయ్యారు. అంత దానికి దావోస్ వరకు వెళ్లాలా? అన్న ప్రశ్న ఉత్పన్నమైంది. విపక్షాలు సైతం టార్గెట్ చేసుకున్నాయి. గత సంవత్సరం దావోస్ సదస్సుకు ఏపీ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఆహ్వానం అందింది. అయితే దావోస్ లో విపరీతంగా చలి ఉండడం వల్ల అక్కడకు వెళ్లలేకపోతున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పుకొచ్చారు. మైనస్ 14 డిగ్రీల ఎముకల కొరికే చలిలో స్నానం చేయడం కష్టమని బదులిచ్చారు. దీనిపై విస్మయం వ్యక్తం అయ్యింది. మంత్రి తీరుపై విమర్శలు వ్యక్తమయ్యాయి. మంత్రి అమర్నాథ్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇప్పుడు అదే మంత్రి అమర్నాథ్ టిక్కెట్ వివాదంలో ఉన్నారు. ఇటీవల ఆయనను అనకాపల్లి ఇన్చార్జి బాధ్యతలు నుంచి తప్పించారు. కొత్తగా ఇన్చార్జిగా నియమించలేదు. దీంతో ఆయన మనస్థాపంతో ఉన్నారు. పట్టించుకునే స్థితిలో లేరు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం దూకుడుగా ఉంది. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు దావోస్ లో పర్యటించారు. భారీ పెట్టుబడులే లక్ష్యంగా పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నారు. కానీ ఏపీ సీఎం జగన్ మాత్రం దావోస్ సదస్సు పై నోరు విప్పడం లేదు. తెలంగాణ కంటే ఏపీలో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు స్వదేశీ పారిశ్రామిక సంస్థలు ఉత్సాహం చూపడం లేదు. విశాఖలో వ్యాపారాలు చేయలేనని వైసిపి ఎంపీ ఎంవివి సత్యనారాయణ ప్రకటించారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. గత ఐదు సంవత్సరాలుగా పరిశ్రమల జాడలేదు. కనీసం పారిశ్రామికవేత్తలను ఆకర్షించాలన్న ప్రయత్నం జరగలేదు. దీంతో ఏపీలో నిరుద్యోగం పెరిగింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. జగన్ దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# సినిమాస్కోప్

## పూజతో ప్రారంభం



ధనుష్, నాగార్జున అక్కినేని నటిస్తున్న మల్టీస్టారర్ చిత్రం కోసం చేతులు కలిపారు. ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి (ఏషియన్ గ్రూప్ యొక్క యూనిట్), అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్‌రావు నిర్మిస్తునారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమానికి సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు, భరత్ నారంగ్, జాన్వీ నారంగ్ తదితరులు హాజరయ్యారు. ధనుష్‌తో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించడంతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఇద్దరు స్టార్స్‌ని బిగ్ స్క్రీన్‌పై కలసి చూడటాని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది. నికేత్ బొమ్మి డీవోపీగా పని చేస్తుండగా, రామకృష్ణ సబ్బని, మోనికా నిగోత్రే ప్రొడక్షన్ డిజైన్ నిర్వహిస్తున్నారు.

## చెంపదెబ్బకు వల వలా ఏడ్చేశాను: రష్మిక



రణబీర్ ఎంత పెద్ద స్టార్ హీరో..! అయినా అతడు ఒక అమ్మాయి చేత చెంప దెబ్బ తిన్నాడు. ఎమోషన్‌లో ఫెడీల్మని ఒకటిచ్చేసరికి చెంప పగిలింది. కొట్టింది ఎవరో కాదు.. రష్మిక మందన్న. ఎంత నేషనల్ క్రష్ అయినా తమ ఫేవరెట్ హీరోని చెంప దెబ్బ కొడితే అభిమానులు ఊరుకుంటారా? ఇదే టాలీవుడ్ లో అయితే రచ్చ రచ్చ అవుతుంది. బాలీవుడ్ లో కాబట్టి హిందీ అభిమానులు అర్థం చేసుకున్నారు! ప్చ్.. మరి ఆ చెంప దెబ్బ కొట్టినప్పుడు రష్మిక ఫీలింగ్ ఏంటి? అంటే.. ఇదిగో ఇప్పుడు ఇలా ఓపెనైంది. రష్మిక మందన్న యానిమల్ చిత్రంలో అద్భుత నటనతో కట్టి పడేసింది. రణబీర్ తో కొన్ని ఎమోషనల్ సీన్లలో అయితే అదరగొట్టేసింది. ఇదే స్పీడ్ లో రణబీర్ కపూర్‌ను చెంపదెబ్బ కొట్టిన విషయం తెల్సిందే. రష్మిక ఈ చిత్రంలో రణబీర్ కపూర్ భార్య పాత్రను పోషించింది. ఒక సన్నివేశంలో రణ్‌విజయ్ (రణ్‌బీర్)ని చెంపదెబ్బ కొడుతుంది. దాని గురించి తాజా ఇంటర్వ్యూలో రష్మిక ఓపెనైంది. ఈ తీవ్రమైన సన్నివేశం ఒకే టేక్‌లో చిత్రీకరించారని, సన్నివేశం పూర్తయిన తర్వాత తాను ఏడ్చేశానని తెలిపింది. "మొత్తం సీక్వెన్స్ ఒకటే టేక్ .. ఎందుకంటే నా పాత్రలో చాలా కదలికలు ఉన్నాయి. ఇది (చెంప దెబ్బ) ఊహించదగినది కాదు. నేను ఏం చేయబోతున్నానో నాకు తెలియదు. ఈ పరిస్థితిలో ఉన్న వ్యక్తి ఎలా ఫీల్ అవుతాడో దానిని అనుభూతి చెందాలని సందీప్ నాకు చెప్పాడు. నాకు ఇది మాత్రమే గుర్తుంది. యాక్షన్ .. కట్ మధ్య నాకు ఏమీ గుర్తు లేదు. నేను దానిని ప్రాసెస్ చేయలేను. నా మెదడు ఖాళీ(బ్లాంక్) అయింది"అని రష్మిక తెలిపింది. సన్నివేశం పూర్తయినా కానీ.. తాను ఇంకా ఆ క్షణంలోనే ఉండిపోయానని.. షాట్ పూర్తయిన తర్వాత కూడా ఏడుస్తూనే ఉన్నానని రష్మిక చెప్పింది. రణబీర్ వద్దకు వెళ్లి అతడు బాగున్నాడా? అని కూడా అడిగిందట.ఆ సీక్వెన్స్ తర్వాత నేను నిజంగా ఏడ్చాను. నేను అతడి(రణబీర్)ని చెంపదెబ్బ కొట్టాను.. నేను అతడిపై అరుస్తున్నాను.. గందరగోళం జరుగుతోంది.. ఇంతలోనే తేరుకుని నేను రణబీర్ వద్దకు వెళ్లి, అది సరేనా? బాగున్నారా?అని అడిగాను.. అని తెలిపింది. ఈ సన్నివేశాన్ని ఒకే టేక్‌లో చిత్రీకరించారని, మేము ఆ సన్నివేశ క్రమాన్ని సగం రోజులో పూర్తి చేసామని రష్మిక వెల్లడించింది.నేను దీన్ని ఇష్టపడ్డాను.. ఒక నటిగా ఇది గొప్పదని ఆ క్షణంలో నేను గ్రహించాను. దర్శకరచయితలు ప్రతిసారీ ఇలాంటి సన్నివేశాలను రాయరు. ఈ సినిమాలో ఈ సీక్వెన్స్ చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. నేనే ఆశ్చర్యపోయాను అని రష్మిక ఎమోషనల్ అయింది.యానిమల్ కథాంశం ఒక తీవ్రమైన వ్యక్తి చుట్టూ తిరుగుతుంది. అతడికి తండ్రి అంటే వల్లమాలిన ప్రేమ. తండ్రితో అతడి విషపూరిత సంబంధం చాలా ఎమోషన్ ని రగిలిస్తుంది. మెషిన్ గన్‌తో 200 మందిని కాల్చివేయడానికైనా వెనకాడని సీరియస్ పాత్ర అది.

## వరుణ్ తేజ్ కి బన్నీ క్యూట్ బర్త్ డే విషెస్!



టాలీవుడ్ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ పుట్టిన రోజు నేడు. వరుణ్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదిక గా బర్త్ డే విషెస్ తెలిపారు. హ్యాపీ బర్త్ డే టు మై స్వీటెస్ట్ కజిన్ అంటూ చెప్పుకొచ్చారు. అంతేకాక బన్నీ ఒక ఫోటో ను కూడా పోస్ట్ కి జత చేశారు. ఈ ఫోటో లో అల్లు అర్జున్, వరుణ్ తేజ్ లు సూపర్ స్టైలిష్ గా ఫోజులిచ్చారు. ఈ ఫోటో ఫ్యాన్స్ ను విశేషం గా ఆకట్టుకుంటుంది. మెగా హీరో వరుణ్ తేజ్ నెక్స్ట్ ఆపరేషన్ వాలెంటైన్ లో కనిపించబోతున్నారు. ఫిబ్రవరి 16, 2024న ఈ సినిమా ఆడియెన్స్ ముందుకు రాబోతుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తదుపరి పుష్ప 2 ది రూల్ లో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్ట్ 15, 2024 న థియేటర్ల లో రిలీజ్ కానుంది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## స్వశక్తిని నమ్ముకున్నాను



రకుల్ ప్రీత్‌సింగ్

రకుల్ ప్రీత్‌సింగ్ ఒకప్పుడు టాలీవుడ్‌లో అగ్రశ్రేణి కథానాయిక. దాదాపు అందరి స్టార్స్ కాంబినేషన్‌లో నటించింది. తెలుగు మాత్రమే కాదు ఇతర దక్షిణాది భాషల్లో నటించి తనకంటూ ప్రత్యేకతను చాటుకుంది. ఆ తర్వాత కొత్త హీరోయిన్ల రాకపెరగడంతో రకుల్ లాంటి వారికి అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. అయితే ఈ పరిస్థితిని గ్రహించే రకుల్ బాలీవుడ్‌కు వెళ్లింది. హిందోలో ఆణె తొలి చిత్రం యారియాన్ (2013). ఆ ర్వాత అనేక చిత్రాల్లో నటించింది. అయితే బాలీవుడ్‌లో కూడా ఆశించిన స్థాయి విజయాలు ఆమెకు దక్కలేదు. కానీ నటిగా మాత్రం పేరు తెచ్చుకుంది.

హిందీ కెరీర్ పదేళ్లు పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియాలో సినిమా పోస్టర్ షేర్ చేస్తూ తనను ఆదరించిన ప్రేక్షకులకు, పరిశ్రమకు కృతజ్ఞతలు తెలిపింది. ఇప్పటి వరకు తన ప్రయాణం స్వశక్తిని నమ్ముకునే జరిగిందని, ఈ స్థాయికి చేరుకున్నానంటూ రకుల్ పోస్ట్ పెట్టింది. భవిష్యత్తులో ఇంకా సాధించాల్సి ఉందని పేర్కొంది. కలల వెంట పరుగు ఆపే ప్రశ్నే లేదంటూ చెప్పుకొచ్చింది. తాజాగా రకుల్ నటించిన అయలాన్ సినిమా గతవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.


## ఫాంటసీ ప్రపంచం... భైరవకోన

హీరో సందీప్ కిషన్, విఐ ఆనంద్‌ల ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. రాజేష్ దండా నిర్మిస్తుండగా, అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. ఫిబ్రవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన వేడుకలో ట్రైలర్ విడుదల చేశారు. సందీప్ కిషన్, వర్షా బొల్లమ్మ మధ్య ప్రారంభమైన ట్రైలర్ తర్వాత భైరవకోన అనే ఫాంటసీ ప్రపంచంలోకి ప్రేక్షకులని తీసుకెళ్ళింది. గరుడు పురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవకోన అనే వాయిస్ పరిచయంతో భైరవకోన ఫాంటసీ ప్రపంచాన్ని చాలా అద్భుతంగా చూపించారు. ఫాంటసీ విజువల్ వండర్ ని అద్భుతంగా చూపించిన ట్రైలర్ అంచనాలు పెంచింది. సందీప్ కిషన్ మాట్లాడుతూ దర్శకుడు విఐ ఆనంద్ గారు అనుకున్న ప్రాజెక్ట్ అనుకున్నట్లుగా, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతి ఇవ్వాలని దాదాపు



రెండున్నరేళ్ళు ఈ చిత్రం కోసం ఒక బాధ్యతతో పని చేశాం. నిర్మాత అనిల్ సుంకర గారికి, రాజాకి, నాకు, సినిమాలో పని చేసి అందరికీ ఈ చిత్రం పెద్ద విజయం సాధించడం మా అందరికీ చాలా అవసరం. అన్నారుహీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ శేఖర్ చంద్ర చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. అన్నారు. హీరోయిన్ కావ్య థాపర్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రేక్షకులకు రోలర్ కోస్టర్ రైడ్ లాటి అనుభూతిని అందిస్తుంది. సీట్ ఎడ్జ్ థ్రిల్ ని ఇస్తుంది. అన్నారు. దర్శకుడు విఐ ఆనంద్ మాట్లాడుతూ.. ఊరు పేరు భైరవకోన నా కెరీర్ లో ఛాలెజింగ్ ప్రాజెక్ట్. ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వాలనేది నా భాద్యత. ఊరు పేరు భైరవకోన ఆడియన్స్ కొత్త అనుభూతిని, ఎక్సయిమెంట్ ని ఇస్తుంది. సందీప్ నేను కలసి జర్నీ మొదలుపెట్టాం. మాకు సపోర్ట్ ఇచ్చిన నిర్మాతలు దొరకడం నా అదృష్టం. అన్నారు.నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ ఊరు పేరు భైరవకోన ప్రేక్షకులందరినీ అలరిస్తుంది. మంచి ప్రేమకథ. కామెడీ, ఫాంటసీ, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్ వున్నాయి. అంటూ హీరో సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్, టీం అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఎడారిలో తీసిన తొలి ఇండియన్ సినిమా



మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న సినిమా 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్‌తో పాటు అరబ్ నటుడు తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన 'గోట్ డేస్' నవల ఆధారంగా ఈ సినిమాను దర్శకుడు బ్లెస్సీ రూపొందించారు. మలయాళంలో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి సెకండ్ పోస్టర్‌ను బాలీవుడ్ హీరో రన్వీర్ సింగ్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఇది తప్పకుండా చూడాల్సిన సినిమా.. అంటూ ఆయన పోస్టర్ రిలీజ్ సందర్భంగా క్యాప్షన్ రాశారు. ఈ సెకండ్ లుక్ పోస్టర్ ఎమోషనల్ గా ఉంది. ఒక ఆశతో సుదీర్ఘ ప్రయాణం సాగిస్తున్న కథానాయకుడి భావోద్వేగం అంతా ఆయన మొహంలో కనిపిస్తోంది. నజీర్ క్యారెక్టర్ లో పృథ్వీరాజ్ ఎంతగా ఒదిగిపోయారో ఈ పోస్టర్ చూపిస్తోంది. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ది గోట్ లైఫ్ (ఆడు జీవితం)లో చూపించబోతున్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందు తున్న తొలి భారతీయ సినిమాఅని చిత్ర బృందం అంటోంది.

## తెలుగు సినిమాలో కమెడియన్ తనయ



జామీ లివర్

సినీరంగంలో నటీనటుల వారసులు సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. సెలబ్రిటి హోదాను ఎంజాయ్ చేస్తున్నారు. అదే భాషకు చెందిన నటులు వారి మాతృభాషలో పరిచయం కావడం విశేషం కాదు. కానీ, మరో భాషలో ఎంట్రీ ఇస్తేనే ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తాజాగా ప్రముఖ బాలీవుడ్ హాస్యనటుడు జానీలివర్ కుమార్తె జామీ లివర్ రెడీ అయింది. తెలుగులో రాజీవ్ చిలుక తెరకెక్కిస్తున్న 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాలో జామీ లివర్ నటించనుందని తెలిసింది. ఛోటా భీమ్ క్రియేటివ్ వర్క్స్ టీమ్ ఈ సినిమాకు పనిచేస్తోంది. జానీలివర్ బాలీవుడ్ నటుడు అయినప్పటికీ, ఆయన పుట్టి పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కనిగిరిలోనే. జానీలివర్ బాలీవుడ్‌లో స్టార్ కమేడియన్‌గా వెలుగొందుతున్నారు. నాలుగు దశాబ్దాలకుపైగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తున్నారు. ఆయన నటవారసత్వాన్ని కూతురు జామి కొనసాగించనుంది. జామీ లివర్ ఇప్పటికే హౌస్‌ఫుల్ 4, సహా మరో మూడు హిందీ సినిమాల్లో నటించింది. ఓ వెబ్ సిరిస్, మ్యూజిక్ వీడియో కూడా చేసింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తెలుగు సినిమాలో అవకాశం రావడం పట్ల జామీ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.

ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.